


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 07-09-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 336 పేజీలు : 8 వెల : 1 రూపాయి



# అసెంబ్లీ రద్దు

### మంత్రిమండలి ఆమోదం
### ఏక వాక్య తీర్మానం
### గవర్నర్‌కు వివరణ

హైదరాబాద్: అసెంబ్లీని రద్దు చేస్తూ తెలంగాణ మంత్రివర్గం ఏకగ్రీవ నిర్ణయం తీసుకుంది. ఈరోజు మధ్యాహ్నం సమావేశమైన మంత్రివర్గ సమావేశంలో ఏకవాక్య తీర్మానంపై ముఖ్యమంత్రి కేసీఆర్ సంతకం చేశారు. కేవలం 4 నిమిషాల పాటే జరిగిన సమావేశంలో నిర్ణయించిన సమయానికి సీఎం తీర్మానంపై సంతకం చేసినట్లు సమాచారం. తీర్మాన ప్రతిని గవర్నర్ నరసింహన్‌కు అందజేసేందుకు ముఖ్యమంత్రి తరువాయి 2లో..

## ఏ పార్టీతోనూ పొత్తులుండవు

హైదరాబాద్: కేంద్రంలో తాము మిత్రపక్షం కాదని, ఎంఐఎం ఫ్రెండ్లీ పార్టీ మాత్రమేనని, రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తులు ఉండవని టీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ నాలుగేళ్లలో తెలంగాణ ఆర్థిక ఎదుగుదల 17.17 శాతంగా ఉండగా, ఈ ఆర్థిక సంవత్సరం రాష్ట్ర ప్రగతి 21.96 శాతంగా ఉందని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు పసలేనివని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ హయాంలో మైనర్ ఇరిగేషన్ పూర్తిగా ధ్వంసమైందని మండి తరువాయి 2లో..

# రాష్ట్రం బాగు కోసమే 'ముందస్తు'

- ఆపద్ధర్మ ముఖ్యమంత్రి కేసీఆర్
- 105 మందితో తొలి జాబితా విడుదల
- ఓదేలు, బాబూ మోహన్‌కు టికెట్ నిరాకరణ
- ఐదు స్థానాల్లో అభ్యర్థుల పెండింగ్



హైదరాబాద్: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే 105 మంది అభ్యర్థుల జాబితాను తెలంగాణ రాష్ట్ర సమితి ప్రకటించింది. ఇద్దరికి మాత్రమే టికెట్ నిరాకరించామని, మరో ఐదుగురిని సిట్టింగ్ అభ్యర్థుల టికెట్లను పెండింగ్‌లో ఉంచామని తెరాస అధినేత, ఆపద్ధర్మ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. "తెలంగాణ కోసం తెరాస ఇప్పటి వరకు ఎన్నో త్యాగాలు చేసింది. తెలంగాణకు అవసరమైన ప్రతిసారీ ప్రతి సందర్భంలోనూ రాజీనామాలు చేసి విసిరేశాం. ఇప్పుడు కూడా అదేవిధంగా మరోసారి త్యాగానికి సిద్ధపడ్డాం. రాష్ట్రం బాగు కోసం అసెంబ్లీ రద్దు చేశాం. రద్దు నిర్ణయం ప్రకటించగానే.. ఒక్క ఎమ్మెల్యే కూడా అడ్డు చెప్పకుండా రద్దుకు ఒప్పుకున్నారు. 105 మంది అభ్యర్థులను ప్రకటిస్తున్నాం. ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు.. ఓదేలు, బాబూ మోహన్‌కు టికెట్ నిరాకరిస్తున్నాం. వారికి పార్టీ పదవులు ఇస్తాం. మరో ఐదుగురు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది" అని కేసీఆర్ చెప్పారు.

**పెండింగ్‌లో ఉన్న ఐదు స్థానాలివే..**

చెన్నూరు నుంచి ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ఓదేలుకు ఈ సారి టికెట్ నిరాకరించారు. ఆయన స్థానంలో ప్రస్తుతం ఎంపీగా ఉన్న బాల్కసుమన్‌ను బరిలోకి దించుతున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. మరోవైపు అందోల్ నుంచి బాబూ తరువాయి 2లో..

# భగ్గుమన్న పెట్రో ధర

### పెట్రోల్ డీజిల్ ధరలకు కొత్త రేట్లు ఇవే



ఢిల్లీ: నిన్నటి వరకు పెట్రోల్ ధరలు రూ.79.31గా ఉండగా... గురువారం నుంచి ఆ ధరలు ముంబైలో రూ.86.72, చెన్నైలో రూ.82.41, కోల్‌కతాలో 82.22కు పెరిగాయి. డీజిల్ ధరల్లో కూడా బుధవారం వరకు ఎలాంటి మార్పులు కనిపించ లేదని ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ సంస్థ తెలిపింది. ఢిల్లీలో డీజిల్ ధర లీటరు రూ.71.34 పలుకగా, ముంబైలో రూ.75.74, చెన్నైలో రూ.75.39 కోల్‌కతాలో రూ.74.19గా ఉంది. రికార్డు స్థాయిలో పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు: ఆ 'దేశమే' కారణమన్న మంత్రి అయితే దేశంలో ఇంధన ధరల పెరుగుదల శాశ్వతం కాదని... కేవలం తాత్కాలికమే అని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చమురు ధరలు పెరుగు తుండటం తోనే ఆ ప్రభావం ఇంధన ధరలపై పడుతోందని మంత్రి తెలిపారు.

### వైసీపీ నేతలు సభకు రాకుండా
# గైర్హాజరు కావటం దౌర్భాగ్యం

- రైతుల త్యాగాలను భ్రమరావతి అంటూ జగన్ హేళన చేస్తున్నారు
- బాధ్యతలు మరిచి జగన్ లేఖలతో కాలయాపన చేస్తున్నారు
- అభివృద్ధిని అడ్డుకోవడం ఏ వైసీపీ నేతలు పనిగా పెట్టుకున్నారు
- పట్టిసీమ జలాలతో డెల్టా రైతులు ఆనందంగా ఉన్నారు
- ఏపీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



అమరావతి (వెంకటపాలెం): ప్రజల డబ్బుతో జీతభత్యాలు తీసుకుంటూ, ఎమ్మెల్యేలుగా అన్ని సౌకర్యాలూ పొందుతూ వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా తిరుగుతున్నారని ఏపీ జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు ఎద్దేవా చేసారు. గురువారం ఉదయం అసెంబ్లీ సమావేశాలకు వెళ్లేముందు వెంకటపాలెం ఎన్టీఆర్ విగ్రహం వద్ద విలేఖరులతో మాట్లాడుతూ, అమరావతి, పట్టిసీమ, పోలవరం సహా అన్ని పనులకు అడ్డుపడుతూ కోర్టుల్లోనూ, ఎన్జీటీ లోనూ కేసులు వేయిస్తున్న జగన్మోహన్ రెడ్డి కుట్రలు సాగనివ్వం. తరువాయి 2లో..

# దేశంలో రోడ్ల అభివృద్ధి వాజ్‌పేయీ చలవే

### ఏపీ అసెంబ్లీలో వాజ్‌పేయికి నివాళి
### చంద్రబాబు, బీజేపీ ఎమ్మెల్యేలకు ప్రశంసలు



హైదరాబాద్: దేశంలో రోడ్ల అభివృద్ధికి నాంది పలికింది మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి అని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. ఇటీవల మృతి చెందిన వాజపేయికి ఏపీ అసెంబ్లీ నివాళి అర్పించింది. ఈ సందర్భంగా సంతాప తీర్మానంపై చంద్రబాబు మాట్లాడారు.

గొడుగు, రెయిన్ కోట్‌తో వచ్చిన తరువాయి 2లో..

### జ్వరాల నియంత్రణకు
## ప్రైవేటు ఆసుపత్రులు సహకరించాలి
### విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం: జిల్లాలో ప్రబలుతున్న జ్వరాల నియంత్రణకు ప్రైవేటు ఆసుపత్రులు పూర్తి స్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ కోరారు. సాధారణ జ్వరాలను కూడా డెంగ్యూ జ్వరాలుగా ఖరారు చేస్తూ ప్రజలను ఆందోళనకు గురి చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గురువారం కలక్టరేట్ సమావేశ మందిరంలో నగరంలోని ప్రైవేటు ఆసుపత్రులు, డయాగ్నోస్టిక్ సెంటర్ల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. ఇందుకు గల కారణలను విశ్లేషిస్తూ జ్వరాల నియంత్రణకు జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన పలు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అయితే జ్వరాల బాధపడే వారిలో చాలా మంది ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరి చికిత్స పొందుతున్నారన్నారు. తరువాయి 2లో..

# మహిళలపై దాడులు పెరిగాయి

- భూములు లాక్కుంటున్నారు
- మూడు మండలాల రైతుల గోడు
- మరో రైతు ఆవేదన
- జననేత వద్ద బాధల మొర
- 'పెందుర్తి'లో ప్రజా సంకల్పయాత్ర



పెందుర్తి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర 256వ రోజు గురువారం విశాఖ జిల్లా పెందుర్తి నియోజకవర్గంలోని అమృతపురం శివారులోని శిబిరం నుంచి ప్రారంభమై అమృతపురం శివారులోని శిబిరం నుంచి ప్రారంభమై అమృతపురం, ఎప్పవానిపాలెం మీదుగా జెర్రిపోతుల పాలెం వరకు కొనసాగింది.

రోజంతా పెందుర్తి నియోజకవర్గం, సబ్బవరం మండలంలోనే పర్యటించిన జననేత, ప్రతీ చోట ప్రజలతో మమే కమై సమస్యలు తెలుసుకున్నారు. బుధవారం సాయంత్రానికి తరువాయి 2లో..



# రేచర్లపేటలో144 సెక్షన్ ఎందుకు

కాకినాడ : రత్నాలపేటగా పేరొందిన రేచర్లపేట రచ్చకీడ్చువద్దని రేచర్లపేట కులపెద్దలు కోరారు. గురువారం రేచర్లపేట కమ్యూనిటీహాలు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కుల పెద్దలు , టొంపల తాతారావు, దొర్లచిట్టిబాబు, అంబటిచిన్నా, గండేటి కింగ్‌లు మాట్లాడుతూ రేచర్ల పేట చరిత్ర గలదని అటువంటి రేచర్లపేటను అబాసు పాలు చేయాలనే ఉద్దేశ్యంతో కొంత మంది బయటి వ్యక్తులు తమ పేటలో ప్రవేశించి కొన్ని అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడటం బాధాకర విషయమన్నారు. రేచర్ల పేటకు ఆనుకొని వున్న కొన్ని ప్రాంతాలలో ఏ సంఘటన జరిగినా అవి రేచర్లపేటకు అంటకట్టడం పొరపాటిగా మారిందన్నారు. ప్రశాంతమైన రేచర్లపేటలో 144 సెక్షన్ విధించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. పోలీసు శాఖ తమ పేటలో అవగాహన సదస్సులు పెట్టి ప్రజలను చైతన్యవంతులను చేయకుండా పోలీసు పికెటింగ్‌లు ఏర్పాటు చేసి మహిళలను, విద్యార్ధులను ఇంట్లకే పరిమితంచేసి భయభ్రాంతులకు లోనయ్యే విధంగా పోలీసులు వ్యవహరిస్తున్నా తీరును తప్పుపట్టారు. విద్యావంతులు అధికంగా ఉన్న తమ పేటలో ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆలోచనావిధానాలను ఆచరిస్తూ నడుచుకొనేవారమన్నారు.రేచర్లపేట కూడలిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి, పోలీసు పెట్రోలింగ్ నిర్వహించాల్సిందిగా అనేక మారులు పోలీసులకు విజ్ఞప్తి చేసినా తమ విన్నపాన్ని పెడచెవిన పెట్టారన్నారు.తాము కోరినట్లు చేస్తే ఈనాడు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఇకనైనా పోలీసు బందోబస్తును తొలగించి ప్రశాంత వాతావరణం కలుగ ´జేయాలన్నారు .రేచర్లపేటలో ఎదైనా సమస్య ఉంటే తమతో చర్చించి నిర్ణయం తీకోవాలని పోలీసు అధికారులను కోరారు.

# మనస్థాపంతో వివాహిత ఆత్మహత్య

గొలుగొండ : చోద్యం గ్రామంలో తండ్రి మందలించడంతో వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. సంఘటనకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కోటవురట్ల మండలం దార్లపూడి గ్రామానికి చెందిన గొన్నేంటి కామేశ్వరశర్మ, సత్యవతి దంపతులు కుమార్తె అనూష(23) గొలుగొండ మండలం చోద్యం గ్రామానికి చెందిన ల్యాబ్ టెక్నీషియన్ సత్యనారాయణకు ఏడాది క్రితం వివాహమైంది. 20 రోజుల కిందట అనూష తల్లిదండ్రులు చోద్యంలోని అల్లుడు ఇంటికి వచ్చారు. ఈ నేపధ్యంలో బుధవారం రాత్రి అనూష తల్లిదండ్రులు మద్య బంగారు ఆభరణాల విషయమై గొడవలు జరుగుతుండగా అనూష తండ్రితో ఎందుకు గొడవ పడుతున్నావని తల్లిపై చేయిచేసుకుంది. దీంతో తండ్రి కామేశ్వరశర్మ అనూషను తీవ్రవ స్థాయిలో మందలించాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన అనూష అర్ధరాత్రి నిప్పంటించుకుంది. అనూష గట్టిగా కేకలు వేయడంతో మేడపై పడుకున్న భర్త కిందకు వచ్చి కాపాడే ప్రయత్నం చేశాడు. తీవ్రంగా కాలిపోయిన అన్నపూర్ణ అనూషను నర్సీపట్నం ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని మృతదేహాన్ని పోస్టుమార్టంకు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించామని ఎస్సై రమేష్ తెలిపారు.

# డెంగీజ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## -స్పెషల్ డిప్యూటీ కలక్టర్ బాలత్రిపుర సుందరి

విజయనగరం: డెంగీజ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్పెషల్ డిప్యుటీ కలక్టర్ బాలత్రిపుర సుందరి అన్నారు. ఎలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 105 ఆధ్వర్యంలో ఉడాకాలనీ ఫేజ్2 షిర్డీసాయిబాబా దేవాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత హెూమియో వైద్యశిబిరంలో పాల్గొని డాక్టర్ గాడిప్రసాద్‌తో కలిసి మందులను పంపిణీ చేసారు. డాక్టర్ గాడి ప్రసాద్ మాట్లాడుతూ కళ్లు కదలించలేని పరిస్థితి, కండరాల్లో, ఎముకల్లో భరించలేని నొప్పి, వంటిపై పొక్కులు ఈ వ్యాధి లక్షణాలని, వ్యాధి బారిన పడకుండా ముందు జాగ్రత్తగా మందులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. దోమతెరలను వాడాలని, ఇంటా బయటా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, తాగి వదిలేసిన కొబ్బరిబొండాలు, ఖాళీ టైర్లు, ఖాళీ డబ్బాలు, పనికిరాని సామాన్లు ఇంటి బయట నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలయన్స్‌క్లబ్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్, 28వ వార్డు కౌన్సిలర్ పిన్నింటి కళావతి, పిన్నింటి సూర్యనారాయణ దంపతులు, దేవాలయం కమిటీసభ్యులు బుచ్చిబాబు, రమణమూర్తి, సముద్రాల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసమే గామదర్శిని గ్రామ వికాసం



కొయ్యూరు : ప్రజల సమస్యలు పరిష్కారానికే గ్రామదర్శిని కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని ఎంపిపి సత్యనారాయణ అన్నారు. గురువారం గ్రామదర్శిని కార్యక్రమం మర్రివాడలో నిర్వహించారు. గ్రామస్థులతో మర్రివాడ ప్రాధమిక పాఠశాల వద్ద సమావేశమైన అధికారులు గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. అనంతరం సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కె.పార్వతమ్మ, ఎంపిడిఒ ఎస్‌కె. రహమాన్, వ్యవసాయాధికారి విజయలక్ష్మి, ఐసిడిఎస్ పిఒ గౌతమి, ఏఇలు రామకృష్ణ, విశ్వతేజ, ఈఒపిఆర్‌డి వరలక్ష్మితో పాటు ఏపిఒ వెలుగు, ఇతర అధికార్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇగ్నో బ్రిడ్జి కోర్స్ సమన్వయ కర్తల అవగాహనా సదస్సు

విశాఖపట్నం : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) భారత ప్రభుత్వ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహకారంతో నర్సింగ్? రంగంలో పనిచేస్తున్న వారికోసం ఒక కొత్త బ్రిడ్జి కోర్సును తయారు చేసింది. వైద్య, ఆరోగ్య రంగాల్లో పని చేస్తున్న నర్సులలో వివిధ నైపుణ్యాల్ని పెంచేవిధంగా, వారి సేవల్ని ''మిడ్? లెవెల్ ప్రొవైడర్'' లుగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపయోగించుకోవడానికి వీలుగా ఈ కోర్సును ఇగ్నో తయారు చేసింది. ఈ కోర్సును అందించడానికి ఇగ్నో

విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలోని ఐదు జిల్లాలలో ఒక్కోటి చొప్పున ఐదు అధ్యయన కేంద్రాలు ఏర్పాటు చేసారు. అవి %--% ప్రభుత్వ నర్సింగ్? కళాశాల, శ్రీకాకుళం, జిల్లా ఆసుపత్రి, విజయ నగరం, ప్రభుత్వ నర్సింగ్? కళాశాల, కె.జి.హెచ్?., విశాఖపట్నం, ప్రభుత్వ నర్సింగ్? కళాశాల, కాకినాడ మరియు జిల్లా ఆసుపత్రి, ఏలూరు. ఈ అధ్యయన కేద్రాల సమన్వయ కర్తల అవగాహనా సదస్సు ఈ నెల ఏడవ తారీఖున ఇగ్నో ప్రాంతీయ కేంద్రం కార్యాలయంలో జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, %ూ ఝుఎజూబీ ఖీఔ% డైరెక్టరేట్ అదనపు సంచాలకులు డా. %ు%. గీతా ప్రసాదిని ముఖ్య అతిధిగా విచ్చేసి సమన్వయకర్తల నుద్దేశించి ప్రసంగిస్తారు. అధ్యన కేంద్రాలలో ఈ బ్రిడ్జి కోర్సును అందించడానికి కావాల్సిన సౌకర్యాలు, నియమ నిబంధనలు, ఇతర అంశాలపై ఇగ్నో అధికారులు, ప్రభుత్వ

అధికారులతో సవివరమైన చర్చలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డా. ఎస్. రాజారావు, సహాయ సంచాలకులు డా. గోనిపాటి

# కేడిపేటలో ఘనంగా మరిడిమాంబ అమ్మవారి పండుగ



గొలుగొండ : గురువారం కేడిపేట గ్రామ దేవత మరిడిమాంబ అమ్మవారి పండుగను గ్రామస్థులు అత్యంత ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమ, చీరలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పండుగలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కేడిపేట ఎస్సై రమేష్ గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో గొలుగొండ జెడ్పీటీసీ చిటికెల తారకవేణుగోపాల్, పలువురు నాయకులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గొల్లలపాలెంలో డెంగ్యూ

రావికమతం : మండలంలోని గొల్లలపాలెం గ్రామానికి చెందిన నానాజీకి అనే డెంగ్యూ వ్యాధి సోకింది. వారం రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతూ విశాఖలోని కేజిహెచ్‌కు తీసుకువెళ్లగా అక్కడ వైద్యులు రక్త పరీక్షలు నిర్వహించి డెంగ్యూ ఉన్నట్లు నిర్ధారించారు. ప్రస్తుతం ఆయన అక్కడే చికిత్స పొందుతున్నాడు. నానాజీకి డెంగ్యూ ప్రబలిన సమాచారాన్ని కేజిహెచ్ వైద్యులు ఇక్కడి పిహెచ్‌సి సిబ్బందికి తెలిపారు.

# ఎన్టీఆర్ వైద్యాలయాన్ని ఎమ్మెల్యే పీలా భ్రస్టు పట్టిస్తున్నారు

అనకాపల్లి :ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. ఈమేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేసారు. డెంగ్యూ జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మెరుగైన సౌకర్యాలు లేక కార్పోరేటు ఆసుపత్రులకు పోవాల్సిన పరిస్తితి నెలకొందన్నారు. దీంతో ఖర్చును బరించలేని స్దితిలో పేదలు ఇబ్బందులకు గురవ్వాల్సిన పరిస్తితి ఉందన్నారు. సరిపడ వైద్యులు నర్సులు పారా మెడికల్ సిబ్బంది లేకపోవడం వలన, రోగులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని చెప్పారు. వైద్య సేవలు తూతు మంత్రంగా నడుస్తున్నాయన్నారు. కోట్లాది రూపాయలతో వైద్య సేవలు అందిస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం మాటలు నీటి మూటలుగా మిగిలాయన్నారు. స్దానిక ఎమ్మెల్యే, సూపరిడెంటెంట్‌లు ఆసుపత్రిని బ్రస్టు పట్టిస్తున్నాని విమర్సించారు. ఇప్పటికైనా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.

# పరిశుభ్రతకు ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలి

నర్సీపట్నం : పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని మండల ప్రత్యేక అధికారి బివి రమణ సూచించారు గురువారం చెట్టు పల్లి పంచాయతీ నగరంలో గ్రామదర్శిని కార్యక్రమం జరిగింది. అంగన్వాడి కేంద్రంలో సీమంతాలు నిర్వహించి అన్నప్రాసన చేశారు. పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు. గ్రామంలోని బుర్ర కథ బృందం వివిధ ప్రభుత్వ పథకాలపై పాటలు పాడి అవగాహన కల్పించారు అనంతరం గ్రామంలో రోడ్లు ఎత్తు చేయాలని గ్రామస్తులు చేసిన విజ్ఞప్తిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుకల రమణమ్మ, ఎంపీడీవో జయమాధవి, హౌసింగ్ ఏఈ నాయుడు పి ఆర్ జె ఆర్ డబ్ల్యు మల్లేశ్వరి ఆరోగ్య సిబ్బంది , ఐసిడిఎస్ సిడిపిఒ ఎం.శ్రీ కళ అధికారులు పాల్గొన్నారు.

# దశల వారీగా వార్డుల అభివృద్ధి

నర్సీపట్నం: దశలవారీగా అన్ని వార్డులను అభివృద్ధి చేస్తున్నామని నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు అన్నారు. గురువారం గ్రామదర్శి కార్యక్రమాన్ని మున్సిపాలిటీలోని 9వ వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో పర్యటించి మొక్కలను నాటారు. అనంతరం గర్భిణీలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్ని వార్డులను అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, సిడిపిఒ ఎం.శ్రీకళ, వైస్ చైర్మన్ తనయుడు దొరబాబు, కౌన్సిలర్లు సత్యనారాయణ, రుత్తల కృష్ణ, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా కాశపు నానాజీ

నాతవరం : రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా నాతవరం మండలం ములగపూడి మండల పరిషత్ పాఠశాలలో ఎస్‌జిటి ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న కాశపు నానాజీ ఎంపికయ్యారు. ఈ మేరకు గుంటూరు జిల్లా మంగళగిరిలో గురుపూజోత్సవ వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.20వేల నగదు, ఒక ట్యాబ్‌ను బహుమతిగా అందజేశారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా మండలానికి చెందిన నానాజీ ఎంపిక కావడంపై స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంఇఒ అమృతకుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

# 13న జిల్లా స్థాయి హరిభజన పోటీలు

రోలుగుంట : మండలంలోని కుసర్లపూడిలో ఈ నెల 13 నుంచి 17వ తేదీవరకు జిల్లా స్థాయి హరిభజన పోటీలు జరగనున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ గండి సింహాద్రి తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని, ప్రతీ బృందం ఎనిమిది భక్తి పాటలు పాడాలన్నారు. ఎవరి వాయిద్యాలు వారే తెచ్చుకోవాలని సూచించారు. ఆసక్తి గల వారు ఈ నెల 10వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9652903163, 8008929889 సెల్ నంబర్లను సంప్రదించాలని వారు సూచించారు.

మొదటి పేజీ తరువాయి

# అసెంబ్లీ రద్దు..

సహా మంత్రివర్గ సహచరులందరూ రాజ్‌భవన్‌కు వెళ్లారు. ఏ పరిస్థితుల్లో అసెంబ్లీ రద్దు నిర్ణయం తీసుకున్నామన్న అంశంపై కేసీఆర్ గవర్నర్‌కు వివరించారు.

***నవంబరులోనే తెలంగాణ ఎన్నికలు***
***డిసెంబర్ మొదటి వారంలో ఫలితాలు***

నాలుగు రాష్ట్రాల ఎన్నికలతో పాటే తెలంగాణలో కూడా ఎన్నికలు జరుగుతాయని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. అక్టోబర్‌లో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై నవంబర్‌లో ముగుస్తాయని వెల్లడించారు. తెరాస అధ్యక్షుడి హోదాలో హుస్నాబాద్ నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించబోతున్నాం. మీ అందరకీ తెలుసు మంచి సమయంలో చేస్తే అంతా మంచిగా ఉంటుంది. చెడ్డ సమయంలో చెడ్డగానే ఉంటుంది. ఎన్నికలు కూడా వీలైనంత తొందరగా వచ్చే ఆస్కారముంది. మీడియాలో ఊహాగానాలు వస్తున్నాయి. అంత గందరగోళం అవసరం లేదు. రాజ్యాంగం ప్రకారం కచ్చితంగా ఎన్నికలు నిర్వహించాలి. డిసెంబరు మొదటి వారంలో ఎన్నికల ఫలితాలు ప్రకటించే అవకాశముంది. మీడియా చాలా ప్రయత్నాలు చేసింది కానీ కొన్ని విషయాలు తెలియనీయలేదు. నేను స్వయంగా కేంద్ర ముఖ్య ఎన్నికల అధికారితో, మిగతా ఇద్దరు కమిషనర్లతో మాట్లాడాను. ఆషామాషీగా చేయరు కదా. సీఎస్ ఎస్.కె.జోషి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రాజీవ్‌శర్మ కూడా మాట్లాడారు. అన్ని విషయాలు కూలంకుషంగా చర్చించాం. రాష్ట్ర ప్రభుత్వం తరపున సంసిద్ధత కూడా తెలియజేశాం. పద్ధతి ప్రకారం అన్ని ఏర్పాట్లూ చేశాం. అభ్యర్థులు కూడా ఎవరి పని వాళ్లు చేసుకుంటే మంచిది. మాకున్న కచ్చితమైన సమాచారం మేరకు నాలుగు రాష్ట్రాలతో పాటే తెలంగాణలో కూడా ఎన్నికలు జరుగుతాయి. మూడు రాష్ట్రాల్లో ఒక విడత పోలింగ్ ఉంటుంది, మధ్యప్రదేశ్‌లో మాత్రం రెండు విడతల్లో పోలింగ్ ఉంటుంది అని కేసీఆర్ అన్నారు.

# ఏ పార్టీతోనూ పొత్తులుండవు

పడ్డారు. గత ఆర్థిక సంవత్సరంలో తమ ప్రభుత్వం నీటిపారుదల రంగం కోసం 25 వేల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం సాధించని ప్రగతిని సాధించామని.. తెలంగాణ అభివృద్ధి ఆగకూడదని కేసీఆర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతి, సంక్షేమాన్ని ప్రధాని సహా అనేక రాష్ట్రాల సీఎంలు పొగిడారని కేసీఆర్ చెప్పారు.

# రాష్ట్రం బాగు కోసమే 'ముందస్తు'

మోహన్ స్థానంలో క్రాంతి కిరణ్‌ను బరిలోకి దించుతున్నారు. తన అవగాహన మేరకు అక్టోబర్ మొదటి వారంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుందని కేసీఆర్ చెప్పారు. మల్కాజిగిరి, చొప్పదండి, వికారాబాద్, వరంగల్ తూర్పు, మేడ్చల్ స్థానాల్లో ఎవరు పోటీ చేస్తారనే దానిపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని తెలిపారు.

***ప్రతిపక్షాలవి పిచ్చి ఆరోపణలు..***

''అనేక త్యాగాలు, పోరాటాల తర్వాత ఆరు దశాబ్దాల తర్వాత తెలంగాణను సాధించుకున్నాం. ఆ తర్వాత అత్యంత మెజార్టీ ఇచ్చి ప్రజలు తెరాసను ఎన్నుకున్నారు. అధికారంలోకి వచ్చాక కొన్ని నెలల పాటు కొన్ని ఒడుదొడుకులను ఎదుర్కొన్నాం. ఆ తర్వాత కుదురుకున్నాం. తెరాస సాధించిన ప్రగతిని ప్రధాని, సహా కేంద్రమంత్రులు ప్రశంసించారు. నాకు 'ఎకనమిక్ టైమ్స్ బిజినెస్ రిఫార్మర్' అవార్డు కూడా వచ్చింది. 40కి పైగా అవార్డులు రాష్ట్రానికి వచ్చాయి. గత నాలుగేళ్లలో 17.17శాతం ఆర్థిక ఎదుగుదల సాధించింది. ఈ ఆర్థిక సంవత్సరం రాష్ట్రం 21.96 శాతం ప్రగతిని సాధించింది. ఓ వైపు ప్రగతి పథంలో రాష్ట్రం దూసుకెళుతుంటే.. ప్రతిపక్ష పార్టీలు పసలేని ఆరోపణలు చేస్తున్నాయి. నీటి పారుదల ప్రాజెక్టుల మీద, పనికిమాలిన దుర్మార్గమైన ఆరోపణలు చేస్తున్నాయి. నీటి పారుదల రంగంపై తెరాస ప్రభుత్వం రూ.25వేల కోట్లు ఖర్చు చేసింది. తెలంగాణతో పోటీపడే రాష్ట్రాలు భారతదేశంలో లేవు. కానీ ప్రతిపక్షాలు పసలేని పిచ్చి ఆరోపణలు చేస్తున్నాయి'' అని కేసీఆర్ అన్నారు.

# వైసీపీ నేతలు సభకు రాకుండా గైర్హాజరు కావటం దౌర్భాగ్యం

రైతుల త్యాగంతో నిర్మితమవుతున్న అమరావతిని భ్రమరావతిగా జగన్ మాట్లాడటం దుర్మార్గమన్నారు. దేశంలోనే నదుల అనుసంధానం చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనన్నారు. నదుల అనుసంధానంలో భాగంగా దేశంలో 16 లింకులు ఉంటే 70ఏళ్లలో ఏ ముఖ్యమంత్రి, ఏ ప్రధానమంత్రి చేయలేకపోయారన్నారు. పట్టిసీమ ద్వారా గోదావరి కృష్ణ అనుసంధానాన్ని చంద్రబాబు గారు చేసి చూపిస్తే జగన్ కు ఎందుకు ఏడుపు అని మంత్రి ప్రశ్నించారు. పట్టిసీమద్వారా గత మూడేళ్ళలో 160 టీఎంసీల నీళ్లు తెచ్చి ఇస్తే రైతులు 18వేల కోట్ల పంటను పండించారని తెలిపారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు 40 టీఎంసీల నీళ్లు తెచ్చామని, ఈ వాస్తవాలు వినలేకే అసెంబ్లీలో సమాధానం చెప్పలేకే ఉత్తర కుమారుల్లాగా జగన్, అతని ఎమ్మెల్యేలు పారిపోయారన్నారు. అసెంబ్లీ కి రాకుండా రోడ్లపై తిరుగుతూ అసభ్యకరంగా తిట్లు తిడుతున్న జగన్మోహన్ రెడ్డికి ప్రజా జీవితంలో ఉండే అర్హత లేదని మంత్రి వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు గల్లంతుకావడం ఖాయం అని మంత్రి ఉమా అన్నారు.

# దేశంలో రోడ్ల అభివృద్ధి వాజ్‌పేయీ చలవే

బీజేపీ ఎమ్మెల్యేలు, టీడీపీ నేత ఆగ్రహం వ్యక్తం చేశారు. వాజపేయికి టీడీపీ అన్నా, ఎన్టీఆర్ అన్నా ఎనలేని అభిమానం అన్నారు. దేశంలో రహదారి అభివృద్ధికి తనవంతు సలహాలను వాజపేయికి అందించానని చెప్పారు. పార్లమెంటులో వాజపేయి ఎంతో హుందాగా వ్యవహరించారని చెప్పారు.

కొన్ని ఆసుపత్రుల భవనాలు సరిగా లేవనే విషయంలో వీరితో తాను ఏకీభవిస్తున్నానని చెప్పారు. అన్ని సబ్ సెంటర్లు, స్కూళ్లు, అంగన్వాడీ, పంచాయతీ, శ్మశానాల నిర్మాణాలను గ్రామీణ ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేస్తున్నాని చెప్పారు. సామాన్యులకు మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యమన్నారు. గ్రామాల్లో వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

# జ్వరాల నియంత్రణకు ప్రైవేటు ఆసుపత్రులు సహకరించాలి

అటు వంటి వారి వివరాలను ఏరోజు కారోజు సాయంత్రం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖకు పంపితే ఆ డాటా ఆధారంగా జ్వరాలు ప్రబలే ప్రాంతాలను గుర్తిస్తూ, వాటి నియంత్రణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడతామన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు కూడా ఈ టెస్ట్ ద్వారా డెంగ్యూ జ్వరాలను నిర్ధారణ చేయాలే గాని సొంత అభిప్రాయాలతో సాధారణ జ్వరాలను కూడా డెంగ్యూ జ్వరాలంటూ ప్రజలను ఆందోళనకు గురిచేయవదన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ అదనపు సంచాలకులు డా. గీతా ప్రసాదిని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.తిరుపతిరావు, అదనపు జిల్లా వైద్యాధికారి డా.ఆర్ రమేష్, జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డా. హేమంత్ కుమార్ తదితరులతో పాటు నగరంలోని ప్రైవేటు ఆసుపత్రులు, డయాగ్నోస్టిక్ సెంటర్ల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మహిళలపై దాడులు పెరిగాయి

2903.8 కి.మి. నడచిన వైఎస్ జగన్మోహన్ గురువారం మరో 4.4 కి.మి. నడిచి ఇప్పటి వరకు మొత్తం 2908.2 కి.మీ. పాదయాత్ర పూర్తి చేశారు. గురువారం అమృతపురం శివారులోని శిబిరం వద్ద ప్రారంభమైన యాత్రకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన అభిమానులు, పార్టీ కార్యకర్తలు సంఘీభావం ప్రకటించారు.

***పార్టీలో చేరిక..***

బీఎస్పీకి చెందిన ఎంపిటిసి జి. జాంబవతి గురువారం శ్రీ వైఎస్ జగన్‌ను కలిసి పార్టీలో చేరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు నియోజకవర్గం సమన్వయకర్త చెట్టి ఫాల్గుణ ఆధ్వర్యంలో ఆమె జననేతను కలిశారు.

***బారులు తీరిన ప్రజలు..***

శిబిరం నుంచి బయలుదేరిన వైఎస్ జగన్, కాసేపటికే అమృతపురం చేరుకోగా, అక్కడ ఆయనకు స్థానికులు ఘనంగా నీరాజనం పలికారు. జననేతకు స్వాగతం చెప్పేందుకు చిన్నా పెద్దా అంతా బారులు తీరారు.

***ఐటిఐ విద్యార్థి భేటీ***

కృష్ణా జిల్లాలో ఐటీఐ చదువుచున్న గణేష్ పాదయాత్రలో జననేతను కలిశారు. కృష్ణా జిల్లాలో ప్రజా సంకల్పయాత్ర సందర్భంగా జిల్లా అంతటా జగన్‌తో కలిసి గణేష్ అడుగులు వేశారు. మళ్లీ ఆయనను చూసేందుకు విశాఖ జిల్లాకు వచ్చాడు. తనను కలిసేందుకు వచ్చిన గణేష్‌తో ఆప్యాయంగా మాట్లాడిన జననేత, ఆ అభిమానిని ఎంతో సంతోషపర్చారు.

***మహిళలపై దాడులు పెరిగాయి***

ఆ తర్వాత ఎప్పవానిపాలెం మీదుగా జెర్రిపోతులపాలెం చేరుకున్న జననేతను గ్రామానికి చెందిన శ్రీలక్ష్మి అనే మహిళ కలిశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో మహిళలపై దాడులు పెరిగాయని తమకు ఏమాత్రం రక్షణ లేకుండా పోయిందని ఆమె వాపోయారు. గ్రామంలో పాదయాత్ర అనంతరం శివారులోని శిబిరం చేరుకున్న జగన్ గురువారం నాటి యాత్ర ముగించారు.

సమస్యలపై మొర

కాగా పాదయాత్రలో ఎక్కడికక్కడ జగన్‌ను కలిసిన వివిధ వర్గాల వారు తమ సమస్యలు మొరపెట్టుకున్నారు. వారందరితో ఆప్యాయంగా మాట్లాడిన జననేత, ప్రతీ ఒక్కరిలో ఒక భరోసా కల్పించారు. ఇక మహిళలు, విద్యార్థులు, పిల్లలు జననేతతో సెల్ఫీకోసం పోటీపడ్డారు.

## దోమలను నియంత్రించాలి



గాజువాకః స్థానిక జోనల్-5 పరిధి 50వ వార్డు బిసి రోడ్ సంజీవి గిరి కాలనీలో జివిఎంసి శానిటరీ అపార్ట్‌మెంట్ వారి ఆధ్వర్యంలో దోమలపై దండయాత్ర ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. వీనిలో భాగంగా దోమల నియంత్రణే ప్రధాన కారణం అన్నారు. దోమలను నియంత్రించడం ద్వారా అనారోగ్యాలను అరికట్టవచ్చునన్నారు. దీనికోసం ప్రతీ ఇంటిలోనూ పారిశుధ్ధ్యం మెరుగుపడేలా కృషి చేస్తామన్నారు. అలాగే దోమల నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. వీధులలో, డ్రైనేజీలలో పూడికలు తీయించి బ్లీచింగ్ పిచికారి చేయాలన్నారు. అలాగే జ్వరాలు సంభవించిన వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణం వలస ఆరోగ్యమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఏడీసీ సకల రెడ్డి, ఏఎంఒహెచ్ డి. భాస్కర రావు, ఏపీడీ మధుసూధన రావు, ఎస్‌పిఓ శ్రీకాంత్, ఎస్ఐ వై. తాతారావు, జన్మభూమి కమిటీ సభ్యులు దొడ్డి రమణ, గంటా అబ్బాయి, జగదీష్, సీతారాం, గాంధీ, యుసిడి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాశీ విశ్వేశ్వరునికి లక్ష బిల్వార్చన పూజ మహోత్సవ వేడుకలు



కంచరపాలెం : జీవీఎంసీ 40 వార్డు పరిది సాయి నగర్ వద్ద వెలశిన శ్రీ శ్రీ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో శ్రావణ మాసం పురస్కరించుకుని కాశీ విశ్వేశ్వరునికి లక్ష బిల్వార్చన పూజ మహోత్సవ వేడుకలు గురువారం ఉదయం ఘనంగా నిర్వ హించారు. ఈమేరకు పూజ కార్యక్రమంలో బాగంగా ఆలయ ప్రధాన అర్చకులు అందుకూరి శివాజీ శర్మ వేద మంత్రాల నడుమ ఉదయం రుద్రాభి షేకం, వినాయకపూజ నిర్వహించారు. అనంతరం స్వామివారికి లక్ష పత్రి పూజ, అమ్మవారికి కుంకు మార్చన నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ నెల 22 వ తేది శనివారం శనిత్రయోదశి సందర్భగా నవగ్రహా లకు వేకువ జామునుండి ప్రత్యేక పూజలతో పాటుగా తైలాభి షేకం నివహించచడం జరుగుతుందని నిర్వహకులు తెలియజేశారు. కార్యక్రమాన్ని ఆలయ ఈ.ఓ.బి.ప్రసాద్ పర్యవేక్షించారు.

# నగరమంతా పరిశుభ్రత గోచరించాలి

**జ్వర బాధితుల బాగోగులు కనుగొని పరామర్శ**

**టూటవున్ పోలీస్ క్వార్టర్స్, సి.బి.యం కాంపౌండ్, భీంనగర్ తదితర ప్రాంతాలలో పర్యటన**

**పాడుబడిన గృహాలలో చెత్తను తొలగించండి**

**అవసరమైతే శానిటరీ పనులకు కూలీలను పెట్టించండి**

**ఇండోర్ ప్లాంట్స్, ఫ్రిజ్‌లు, కులర్స్, మనీప్లాంట్స్‌లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి**

**జివిఎంసి కమిషనర్ హరినారాయణన్**



విశాఖపట్నం: విశాఖ నగరమంతా పరిశుభ్రత గోచరించేలా పారిశుధ్య పనులు నిర్వర్తించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్రపర్యటనలో 15, 16, 29 వార్డులలో డెంగూ జ్వరం వచ్చిన పేషెంట్ల గృహాలను సందర్శించి వారి బాగోగులు, జ్వర కారణాల గురించి అడిగి తెలుసుకొన్నారు. జ్వరరహిత నగరంగా రూపొందించడానికి ప్రజలను చైతన్యవంతం చేయాలని, విస్తృత ప్రచారం గావించాలని అదేశించారు. బాధిత కుటుంబాలకు చెందిన గృహాలలో స్ప్రేయింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. సి.బి.యం కాంపౌండ్‌లోని ఈశ్వర్ వినయగర్ ప్యాలస్, విమల సూర్యసదన్, యం.వి.వి. ఫస్ట్ స్ట్రీట్ , రాయల్ హెూమ్స్ అపార్ట్‌మెంట్లను సందర్శించారు. అనంతరం రెండవ టవున్ పోలీస్ క్వార్టర్స్‌లో వ్యాధిగ్రస్తుని పరామర్శించారు. పరిసరాలను పరిశుభ్రపరచాలని, అవసరమైతే అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఏ.యం.ఓ.హెచ్ ను ఆదేశించారు.

భీంనగర్ ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం పరిసరాలు అపరిశుభ్రతకు నెలవుగా ఉండడంతో వెంటనే పరిశుభ్రపరచాలని జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్‌ను ఆదేశించారు. తదుపరి 29వ వార్డులోని నరహరి దొడ్డి మరుగు దొడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాడుపడిన గృహంలో చెత్త వేస్తున్నందున వారిని గుర్తించి జరిమాన వేయాలని పేర్కొన్నారు.

పర్యటనలో యుసిడి పి.డి డి.శ్రీనివాసన్, ఏపిడి నాగమణి, చంద్రకళ, రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, స్పెషల్ ఆఫీసర్ అమ్మాజీరావు, ఇ.ఇ వెంకటి, యస్ .ఐ కృష్ణమూర్తి, మలేరియా అధికారి వసంతకుమార్, ఏ.ఇ నాయుడు, మూడవ జోనల్ కమిషనర్ చిట్టి బాబు, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్, యస్.ఐ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



# డ్రెయిన్ క్లియరెన్స్, పారిశుధ్యానికి ప్రాధాన్యతివ్వండి

**70వ వార్డు లక్ష్మీపురం, గవరపాలెం, చింతల అగ్రహారం, రావిచెరువుకాలనీల సందర్శన**

**మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలి .. జివిఎంసి కమిషనర్ హరినారాయణన్**



విశాఖపట్నం: అన్ని హౌసింగ్ కాలనీలలో డ్రెయిన్ క్లియరెన్స్, పారిశుధ్యానికి ప్రాధాన్యతనివ్వాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. ఆరవజోన్ 70వ వార్డు లక్ష్మీపురం, గవరపాలెం, చింతల అగ్రహారం, రాతిచెరువు కాలనీలను గురువారం సందర్శించి పలు సూచనలు చేశారు. 74 గృహాలకు స్ప్రేయింగ్ చేయించామని యస్.ఇ వేణుగోపాల్ తెలిపారు. మూడు సంవత్సరాల బేబి జ్వరంతో కె.జి.హెచ్‌లో చికిత్స పొందుతోందని, ఆరోగ్యం మెరుగ్గా ఉన్నట్లు వివరించారు.

అన్ని డ్రెయిన్లలో పూడికతీయాలని, పరిసరాలలో చెత్త చెదారం లేకుండా చూడాలని ఆదేశించారు. జ్వరాల పట్ల, పరిశుభ్రత పట్ల ప్రజలను విస్కృత ప్రచారం ద్వారా చైతన్యవంతం చేయాలని పేర్కొన్నారు. అవసరమైనచోట అధికంగా కార్మికులను వినియోగించి పనులు నిర్వహించాలని సూచించారు. మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు.

పర్యటనలో ఆరవ జోనల్ కమిషనర్ సత్యనారాయణ, జోనల్ ప్రత్యేక అధికారి యస్.ఇ వేణుగోపాల్, ఇ.ఇ నరసింహారావు, బయాలజిస్ట్ పైడిరాజు, ఏ.యం.ఓ.హెచ్ డా.యస్ జయరాం, స్పెషల్ ఆఫీసర్ బాల్యం పి.ఓ రత్నకుమార్, ఏసిపి రామలింగేశ్వరరెడ్డి, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.



## గెడ్డ రక్షణ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన



కంచరపాలెం: జీవీఎంసీ 36 వ వార్డు కంచరపాలెం పరిది దుర్గానగర్ పల్లి వీధి లో 8 లక్షల వ్యయంతో 40 మిటర్ల పొడవునా నిర్మించనున్న గెడ్డ రక్షణ గోడ నిర్మాణ పనులకు జీవీఎంసీ వర్క్స ఎఈ సత్యనారయణ గురువారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈమేరకు జీవీఎంసీ డి.ఈ ఏడుకొండలు, ఈ.ఈ చిరంజీవి అదేశాలమేరకు గెడ్డ రక్షణ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని గుతేదారునికి సూచించారు.కార్యక్రమంలో టీడీపి వార్డు నాయ కులు నమ్మి ఆనందరావు, వై .వి.వి.ఆదినారాయణ, బండారు అప్పలరాజు, ఎలమంచిలి ఈశ్వరి, వెంకటలక్ష్మి,చిన్నమ్మలు తదితరులు పాల్గొన్నారు.

## డిఓఏ సంచాలకునిగా నిమ్మ వెంకట రావుకు బాధ్యతలు



ఆంధ్రవిశ్వవిద్యాలయంః ఏ.యూ. ప్రవేశాల సంచాలకునిగా ఏయూ విద్యా విభాగం సీనియర్ ఆచార్యులు నిమ్మ వెంకట రావు గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఆచార్య కె.రాజేంద్ర ప్రసాద్ బాధ్యతలను ఆచార్య నిమ్మ వెంకట రావుకు అప్పగించారు. పుష్పగుచ్చం అందజేసి అభినందించారు. గతంలో ఆచార్య నిమ్మ వెంకట రావు విద్యా విభాగాధిపతిగా, ఎడ్ సెట్ కన్వీనర్‌గా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహించారు.

# శ్రీహరిపురంలో ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిబిరం



విశాఖపట్నంః రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి గురువారం 46వ వార్డు గాజువాక శ్రీహరిపురం కోడిపందాల దిబ్బలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా డాక్టర్.ఎం.వి.వి.ఎస్.మూర్తి ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు.ఈ శిబిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీల సమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. శ్రీహరిపురంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా స్థానికలలో అధికశాతం మంది కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నాట్లు వైద్యులు గుర్తించారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా గురువారం 200 మందికి దంత పరీక్షలు, 250 మందికి కంటి వైద్య పరీక్షలు, 230 మంరికి స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయుకులు కోరాడ శ్రీనివాస్, కొత్తపల్లి ప్రభావతి, ఎస్.నాగేశ్వరావు, ఎస్.నర్సింగ్‌రావు, ఎన్.అప్పారావు ట్రస్ట్ నిర్వాహకులు లేళ్ళ కోటేశ్వరావు, ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామారెడ్డి, శంకరావు, తదితరులు పాల్గొన్నారు.

# 12న ముస్లిముల ఆత్మీయ సదస్సు

**రాష్ట్ర వైసీపీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫరూఖీ**



విశాఖపట్నం : రాష్ట్రంలో ముస్లీం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వైఎస్సార్ సీపీ అధినేత జగన్‌కు నివేధించడానికి ఈ నెల 12న అరిలోవ బీ.ఆర్.టి.ఎస్.రోడ్ లో ముస్లిం ఆత్మీయ సదస్సు ను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వైసీపీ మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ ఐ. హెచ్.ఫరూఖీ తెలియజేసారు. గురువారం విజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైనార్టీ ముస్లిం సమస్యలను జగన్ దృష్టికి తీసుకువచ్చే విధంగా సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు. ముస్లింలకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజ శేఖర్ రెడ్డి హయాంలో 4 శాతం రిజర్వేషన్‌లు ముస్లింలకు కు చేకూరిందని అన్నారు. దీని ద్వారా ముస్లింలు అన్ని రంగాల్లో కొద్ది వరకు అభ్యున్నతిని సాధించారని తెలిపారు. గతం లో రాజశేజర్ రెడ్డి పాద యాత్ర చేస్తున్నప్పుడు ముస్లిం నాయకులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించగా ఆయన ఎంతో ఉన్నత ఆశయంతో రిజర్వేషన్‌లు తీసుకు వచ్చి ముస్లింల అభివృద్ధి కి పాటు పడ్డారని. ప్రస్తుతం ఈ నెల 12న జగన్ విశాఖకు పాదయాత్రగా వస్తున్న నేపథ్యంలో మరి కొన్ని సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లి రాబోయే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో నెరవేరే విధంగా కొరనున్నట్లు చెప్పారు. ముస్లిం వక్ఫ్ బోర్డ్ భూము పేద ముస్లింల కు ఇళ్లు కట్టుకునేందుకు స్థలాలు కల్పించే విధంగా జగన్ ను ఈ ఆత్మీయ సదస్సులో కొరనున్నట్లు తెలిపారు. అలాగే ముస్లింల కు రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో వైసీపీ మైనార్టీ నాయకులు మహమ్మద్ షరీఫ్, అజం అలీ, సమీరా, నౌషాద్, బర్కత్ అలీ, అప్రోజ్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై వ్యవసాయ యంత్రాలు

యలమంచిలి రూరల్ : ప్రభుత్వం రాయితీపై పంపిణీ చేస్తున్న వ్యవసాయ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక వ్యవసాయాధికారి ఏఒ స్వప్న కోరారు. ప్రస్తుతం చిన్న ట్రాక్టర్లు, దమ్ము సెట్లు, రోటావేటర్, పవర్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ వీడర్స్, పవర్ టిల్లర్లు, డిజిల్ ఇంజన్లు అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ యంత్రాలు చిన్న, సన్నకారు రైతులకు 50 శాతం, ఎస్సీ రైతులకు 75శాతం రాయితీపై పంపిణీ చేస్తామని తెలిపారు. వ్యవ సాయంలో యాంత్రీకరణ లాభదాయ కరంగా ఉంటుందని అన్నారు. రాయితీపై సరఫరా చేస్తున్న యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజా సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

**- వైకాపా ఉత్తర నియోజకవర్గ కార్యాలయం ప్రారంభం**

**- కోలాహలంగా వచ్చిన ఉత్తర నియోజకవర్గ కార్యకర్తలు**



విశాఖపట్నంః వైకాపా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో సీతమ్మధార బి.యెస్.లేఔట్ 4వ పట్టణ పోలీస్ స్టేషన్ దరి వైకాపా పార్టీ కార్యాలయం ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయం గురువారం రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ల్లఅనంతరం విలేఖరల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విజయ సాయిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్ర చేస్తున్న మన జగనన్న పాదయాత్ర ఈ నెల 9న కంచరపాలెం మెట్టు వద్దకు చేరుకొన్నాక అక్కడ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని ఈ సభకు విశాఖ తూర్పు, ఉత్తరం, దక్షిణ, పశ్చిమ నియోజకవర్గ, భీమిలి, గాజువాక పరిధిలోని గల సమన్వయకర్తల సహకారంతో వార్డు అధ్యక్షులు బూత్ స్థాయి అధ్యక్షులు, సభ్యులు అనుబంధ సంఘ సభ్యులు సమిష్టిగా పని చేసి మన జగనన్న పాదయాత్రకు ప్రజలతో పాటు వచ్చి విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మళ్ళా విజయ ప్రసాద్, పార్లమెంట్ అధ్య క్షుడు తైనాల విజయ కుమార్, పార్లమెంట్ సమ న్వయకర్త ఎం.వి.వి. సత్య నారాయణ, తూర్పు నియో జకవర్గ సమ న్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్, గాజువాక నియో జక వర్గ వర్గ సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి, ఎస్.కోట సమ న్వయకర్త రొంగలి జగన్నాథం, కొయ్యా ప్రసాద్ రెడ్డి, చొక్కాకుల వెంకట రావు, మాజీ శాసన మండలి సభ్యులు యు.వి. సూర్య



నారాయణ రాజు, మాజీ శాసనసభ్యుడు య.వి.రమణమూర్తి రాజు, జిల్లా సహకార సంఘం చైర్మన్ సుకుమార్ వర్మ , రాష్ట్ర కార్యదర్శి సనపల చంద్రమౌళి, ప్రచార కార్యదర్శి పక్కి దివ్వాకర్, యువజన విభాగం నాయకులు కొండా రాజీవ్ గాంధీ, ఆళ్ళ శివగణేష్ , గరికన గౌరి మరియు ఉత్తర నియోజకవర్గ లో గల వార్డు అధ్యక్షులు, భూత్ కమిటీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### మోయలేని భారం

పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరుగుతుండటంతో సామాన్య, మధ్యతరగతి ప్రజల్లో కలవ రం చెలరేగుతున్నది. డాలర్‌తో రూపాయి విలువ తగ్గడం, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధర పెరుగడం ఇందుకు ప్రధాన కారణాలు. పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరుగడానికి అంతర్జాతీయ కారణాలు ఉండవచ్చు. కానీ వీటి ధరలు ఆకాశాన్నంటుతున్నా, ప్రభుత్వం తమకు సం బంధం లేదన్నట్టుగా వ్యవహరించడం విమర్శలకు తావిస్తున్నది. పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరుగడం వల్ల సామాన్యులకే భారం కాదు. ఆ ప్రభావం మొత్తం ఆర్థిక వ్యవస్థపైనే ఉంటుంది. 2013-14 నుంచి పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ఎక్సైజ్ సుంకం భారీగా పెరిగింది. నాలుగేండ్లలో ఎక్సైజ్ సుంకం లీటర్ పెట్రోల్‌కు 9.48 నుంచి 21.48 రూపాయలు పెరిగింది. డీజిల్‌పై సుం కం 3.56 నుంచి 15.33 రూపాయలు పెరిగింది. పెట్రోల్ ధరలో దాదాపు సగం పన్ను ఉంటున్నది. రూపాయి పరిస్థితి ఎప్పుడు బాగుపడుతుందో తెలువదు. ఇరాన్‌పై అమెరికా ఆంక్షల నేప థ్యం అంతర్జాతీయ పరిస్థితి మన చేతిలో లేదు. అందువల్ల ప్రభుత్వమే తన పరిధి లో సామాన్యులకు ఊరట కలిగించడానికి ప్రయత్నించాలె. పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరుగడానికి అంతర్జాతీయ కారణాలున్నాయి. అయితే చైనా, పాకిస్థాన్, శ్రీలంక, నేపాల్ వంటి ఇరుగు పొరుగు దేశాలకు, వర్ధమాన ఆర్థిక వ్యవస్థలకు కూడా ఇదేరీతిలో అంతర్జాతీయ కారణాలు వర్తిసాయి. అయినా అక్కడ మన దేశంలో మాదిరిగా భారీ ధరలు లేవు. మన దేశంలో కన్నా చాలా తక్కువ ధరకు పెట్రోల్, డీజిల్ ధరలు లభిస్తున్నాయి. పాకిస్థాన్‌లో ఇటీవల కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెట్రోలియం ఉత్పత్తుల ధరలు ఇంకా తగ్గిస్తామని ప్రకటించింది. ఇంధన ధరలు ఇం తగా పెరుగుతున్నప్పటికీ, ప్రభుత్వం పన్నుల తగ్గింపు ద్వారా సామాన్యులకు ఉపశమనం కలిగించడానికి సిద్ధంగా లేదు. ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించడం కూడా లేదని సంకేతాలు అందుతున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలపై పన్నులు తగ్గించడం అసాధ్యమనే వాదన ప్రభుత్వ మద్దతుదారుల నుంచి వినబడుతున్న ది. దీన్ని వారు సమర్థించుకుంటున్న తీరు గమనార్హమైనది. పెట్రోలియం ఉత్పత్తులపై ఒక రూపాయి పన్ను తగ్గిస్తే, మొత్తంగా పదమూడు వేల కోట్ల రూపాయల మేర ఆదాయం తగ్గుతుందని ఆర్థిక నిపుణులు అంటున్నారు. పెట్రోలియం ఉత్పత్తులపై పన్నులు తగ్గిస్తే, సంక్షేమ పథకాలకు కోత వేయవలసి వస్తుందని అంటున్నారు. కానీ ఆర్థిక సంస్కరణలు ప్రారంభమైన తర్వాత కొన్ని లక్షల కోట్ల రూపాయల మేర పరిశ్రమలకు పన్నుల రాయితీలను ఆయా ప్రభుత్వా లు ఇచ్చాయి. కొన్ని పారిశ్రామిక సంస్థలకు లబ్ధి సమకూర్చడానికి ప్రభుత్వం ఇంతగా తన ఆదాయానికి కోత వేసుకోవడానికి సిద్ధపడినప్పుడు, సామాన్యులతో సహా సమాజమంతటికీ లబ్ధి చేకూరే చర్యలు తీసుకోవడానికి సంకోచం ఎందుకు? ఆ లోటు పూడ్చడానికి కోట్లాది మందిని ఆదుకునే సంక్షేమ పథకాలకు కోత వేయమని ఎవరూ చెప్పరు. ఆ లోటును పూడ్చుకోవడానికి ఇతర మార్గాలు అన్వేషించాలె. ఇంధన ధరలు పెరుగడం వల్ల పడే ఇబ్బందుల నుంచి మధ్యతరగతి, సామాన్య ప్రజలు బయటపడటం కష్టంగా మారింది. ఇందుకు కారణం కూడా పాలకులు అనుసరిస్తున్న విధానా లే. ప్రభుత్వ అభివృద్ధి విధానాలు నగరాల విస్తరణకు, ప్రైవేట్ రవాణాకు అనుకూలంగా ఉన్నది. దీనివల్ల బతుకుదెరువు కోసం తెల్లారితే దూర ప్రాంతాలకు వెళ్ళక తప్పదు. ప్రభుత్వ రవాణా క్రమంగా కుంచించుకుపోతున్నది. రవాణారంగాన్ని ప్రైవేటీకరించే పోకడ చాలాకాలంగా సాగుతున్నది. దీనివల్ల పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగినప్పుడల్లా సామాన్యులు విలవిలలాడిపోతున్నా రు. ఒకప్పుడు ఎక్కడి అవసరాలు అక్కడే స్థానికంగా తీరేవి. ఇప్పుడు నిత్యావసర వస్తువులు మొదలుకొని అనేకం ఇతర ప్రాంతాల నుంచి లేదా ఇతర దేశాల నుంచి దిగుమతి అవుతుంటా యి. ఆహార పదార్థాలు స్థానికంగా దొరికినవే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వస్తున్నాయి. ఆర్థికవ్యవస్థ నిర్మాణమే ఈ విధంగా మారిపోయింది. ఈ కారణంగా ఇంధన ధరలు పెరిగినప్పుడల్లా రవాణా భారమై ఆ ప్రభావం అన్ని వస్తువుల ధరలపై పడుతుంది. ఒకప్పుడు కార్ల వంటి వాహనాలు ధనికులకే పరిమితమై ఉండేవి. దేశంలో నగర ప్రాంతాలు తక్కువ. గ్రామాల్లో బస్సు ఎక్కి ప్రయాణించడం చాలా తక్కువ మంది అనుభవం. సమీప గ్రామాలకు ఎడ్ల బండి లేదా కాలి నడక ద్వారా వెళ్ళేవారు. అంతకుమించి వెళ్ళే అవసరం చాలామందికి ఉండకపోయేది. ఆ కాలంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగితే అది ప్రజల సమస్యగా ఉండకపోయేది. కానీ ఇప్పుడు సామాన్యులను దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవడం అవసరం.

## ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసిగించిన బిజేపి ప్రభుత్వమే



అనకాపల్లి : ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను భారతీయ జనతాపార్టీ ఘోరంగా మోసగిం చిందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి టి. సతీష్ వర్మ అన్నారు. శారదానగర్‌లో శ్రీనివాస కళ్యాణ మండపంలో అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా ఆయన హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన నాలుగున్నరేళ్లలో రాష్ట్ర, దేశ ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రత్యేక హెూదా ఇవ్వకుండా బిజెపి ప్రజలను మోసగించిందన్నారు. స్థానిక బిజెపి తెలుగుదేశం నేతలు హెూదాను తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. అలాగే నియోజకవర్గ ఇన్‌చార్జ్ అయ్యార్ గంగాధర్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీని ముందు ముందు మరింత పటిష్ట పరుస్తామని అన్నారు. బూత్ కమిటీలు గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీని గెలిపించడానికి అందరూ సిద్ధం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు బివి కృష్ణారావు, మళ్లపురెడ్డి కోటి బోయిన భానుమూర్తి, కత్తెర శ్రీధర్, తుట్టారమణ, మొగలపల్లి సుబ్బారావు, శరగడం ఉమ, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి 112 మంది మహిళలు చేరిక



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు అలివర్ రాయి మరియు పార్టీ జిల్లా కో కన్వీనర్ డాక్టర్ సునీత ల సమక్షంలో గురువారం తగరపువలస జూట్ మిల్ కల్యాణ మండపంలో 3 మండలాలకు చెందిన 112 మంది మహిళలు పార్టీ లో చేరారు. ఆమె అందరికి కండు వాలు కప్పి పార్టీ లో కి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కో కన్వీనర్ డాక్టర్ సునీత మాట్లాడుతూ విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం తగరపువలసలో ఇంత పెద్ద ఎత్తున మహిళలు పార్టీ లో చేరటం శుభసూచకమనని ఆమె అన్నారు. పవన్ కళ్యాణ్ మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ లు ఇచ్చే వరకు పోరాటం చేస్తారని, ఆయన మహిళల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తారని తెలిపారు. పార్టీ లో చేరిన వీర మహిళలు అంతా, జనసేన పట్ల అంకితభావంతో ఉంటా మని ప్రతిజ్ఞ చేశారు. జనసేన పార్టీ నాయకులు ఆలీవర్ రాయి మాట్లాడుతు రానున్న రోజుల్లో మహిళల పాత్ర రాజకీయాలలో మరియు సమాజం లో కీలకమైనది గా ఉంటుందని, సామాజిక చైతన్యం వారితోనే మొదలవుతుంది అన్నారు. వీరంతా కృషి చేస్తే పవన్ ను ముఖ్యమంత్రి ని చేయటం కష్టం కాదు అన్నారు. జనసేన పార్టీ ఒక్కటే సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. పవన్ ముఖ్యమంత్రి అయితే ఇంటింటికీ ఉచితం గా గ్యాస్ బండ లను ఇస్తారని ఇది మహిళలకు వరం లాంటి పదకమని తెలిపారు. యువత పెద్ద ఎత్తున పార్టీ లో చేరాలని ఈ సందర్భంగా అలివర్ పిలుపు నిచ్చారు.

## నర్సీపట్నం నూకాంబిక ఆలయ నిర్మాణానికి
## రూ.50లక్షలు మంజూరు : మంత్రి అయ్యన్న

నర్సీపట్నం : నర్సీపట్నం నూకాంబిక ఆలయ నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరు అయినట్లు మంత్రి అయ్యన్నపాత్రుడు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దీనికి ప్రభుత్వం రూ.40లక్షలు మంజూరు చేయగా, ప్రజలనుంచి కంట్రిబ్యూషన్ రూ.10లక్షలు చెల్లించాల్సి ఉందన్నారు. తాను రూ.5లక్షలు ఇస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి గల భక్తులు మిగిలిన రూ.5లక్షలు విరాళంగా ఇవ్వాలని కోరారు. నర్సీపట్నం నియోజకవర్గంలోని వివిధ జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలో ప్రహరీ గోడల నిర్మాణానికి రూ.1.50కోట్ల నిధులు మంజూరు అయ్యాయని మంత్రి అయ్యన్న పాత్రుడు తెలిపారు. రెండో విడతగా 43 ప్రాథమిక పాఠశాలలకు ప్రహరీ గోడల నిర్మాణానికి రూ.3.6కోట్లు మంజూరైందని తెలిపారు. జగన్ లేనిపోని హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. నిజాలు తెలుసు కోకుండా జగన్ మాట్లాడటం సరైంది కాదన్నారు.

## ఒంటరి మహిళలకు పింఛన్లు అందించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే
## మంత్రి అయ్యన్నపాత్రుడు



**మత్స్యకారుడికి పింఛన్ పంపిణీ చేస్తున్న మంత్రి అయ్యన్నపాత్రుడు**

నర్సీపట్నం : ఒంటరి మహిళలకు పింఛన్లు అందించిన ఘనత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. గురువారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయ కార్యాలయ సమావేశ మందిరంలో ఒంటరి మహిళలకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నియోజక వర్గంలో 361 మంది ఒంటరి మహిళలకు రూ.1000 చొప్పున పింఛన్ మంజూరు అయిందని చెప్పారు. చేనేత, కల్లుగీత, మత్స్య కారులు, గిరిజనులకు 50 సంవత్సరాలకే పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వం త్వరలో చేనేత, కల్లుగీత, మత్స్యకారులు, గిరిజనులకు 50 ఏళ్లు ఉన్న వారికి పింఛన్లకు అర్హులుగా నిర్ణయిం చారన్నారు. అదే విధంగా మత్స్యకారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి సత్య సాయిశ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఇడి, మండల ప్రత్యేకాధికారి బివి.రమణ, డిఎల్‌పిఒ శిరీషారాణి, నాలుగు మండలాల ఎంపిపిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా వెంకటరమణ

గొలుగొండ : రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా కె.ఎల్లవరం హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడుగా పని చేస్తున్న కె.వెంకటరమణను ప్రభుత్వం ఎంపిక చేసింది. మండలంలో కె.ఎల్లవరం హైస్కూల్లో పని చేస్తున్న ఆయనకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా అవార్డు పొందారు.

## సమయం (కవి)

### పల్లలే సౌభాగ్యాలంట

పెంచిన తల్లి పంచ్చల్లో వుంది
కనికారం కడవల్నిండా వుంది
కంచాల్లో తిండి పుష్టిగా తినమంటుంది
పల్లెల్లో ఆమాటుంది.
పండగ, పబ్బం - ఇంటింట
ప్రతి యింట - చుట్టాలంట
పల్లె సంపద - బతుకులు పంట
ఇంటింట - ఆనందాలంట.
పద్యం చదివితే...
మళ్ళీ, మళ్ళీ ఫలకాలంటు
ఈలలుతో ఉత్సాహలెంతెంతో
పౌరాణిక నాటకాలు పల్లెల్లో యింకెంతో
బతుకులు బాట - పల్లె, పేటల్లో
దానాలకు చల్లని - చేతుల్లు
చేతార నిండంట
చేతార పెట్టినవాడు
పల్లె, పేటంట.
పల్లె, పేటలు, కళకళలాడే రోజులు వస్తున్నాయ్
పల్లెలు కేమి కొరదే లేదని పిద్దాం
చూడముచ్చటగ - పల్లెలు- అనిపిద్దాం
గాంధీ చెప్పిన మాటలు
పల్లె, పేటలు సౌభాగ్యలంట.

... కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం: 9290839512

## పంచాంగం

మాసం : శ్రావణ ; తిథి : ద్వాదశి ఉ.5.46; త్రయోదశి రా.తె.4.20; పుష్యమి ఉ.11.48; రా.వ.11.42ల 1.11 — శుక్రవారం 07-09 -2018

a **మేషం** : ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. ఆత్మవిశ్వాసంతో సవాళ్ళను ఎదుర్కొంటారు. ఉద్యోగ భద్రత వల్ల భవిష్యత్ పట్ల భరోసా వస్తుంది. రాబోయే ఆదాయానికి తగినట్టుగా ప్రణాళికలు రూపొందించుకుంటారు. b **వృషభం** : బంధువుల విషయంలో తలదూర్చడం కంటే మీ పనులు మీరు చేసుకోవడం మంచిది. మీ సంతానం మీ మాటను గౌరవిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడుపుతారు. స్త్రీలకు ప్రకటనలు, స్కీముల పట్ల అవగాహన అవసరం. d **మిథునం** : దీర్ఘకాలంగా కోర్టులో ఉన్న కేసు ఒకటి మీకు ఊరట నిస్తుంది. స్త్రీలు గృహోపకరణాలు కొనుట పట్ల ఆసక్తి చూపుతారు. రాబడికి తగినట్లుగా ఖర్చులు ఉంటాయి. దైవ కార్యాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. తొందరపాటు నిర్ణయాల వల్ల కష్టనష్టాలు చవి చూడాల్సి వస్తుంది. d **కర్కాటకం** : వృత్తుల వారు ఆర్థికంగా నిలదొక్కు కుంటారు. సాహస ప్రయత్నాలు విరమించండి. పలుకుబడి ఉన్న వ్యక్తులతో పరిచయాలేర్పడతాయి. కుటుం బీకుల కోసం ధన బాగా వ్యయం చేస్తారు. ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. e **సింహం** : పత్రిక, ప్రింటింగ్ రంగాల వారికి ఓర్పు, అంకితభావంతో శ్రమించాల్సి ఉంటుంది. స్త్రీలకు పనివారతో ఇబ్బందులు తలెత్తుతాయి. మీరు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మిత్రులను కలుసుకుంటారు. చేతివృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. విద్యార్థుల ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచింది. f **కన్య** : ఇంటా బయట అధిక కృషి అనంతరం మంచి ఫలితాలను పొందుతారు. కొబ్బరి, పండ్ల, పూల, చిరు వ్యాపారులకు కలిసి రాగలదు. స్త్రీలకు అర్జనపట్ల ఆసక్తి, అందుకు అనువైన పరిస్థితులు నెలకొంటాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాలను చేజార్చు కుంటారు. g **తుల** : నూతన టెండర్ల విషయమై ప్రముఖులతో సంప్ర దింపులు జరుపుతారు. రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. స్త్రీలకు ఆరోగ్యకరమైన సంప్రదింపులు జరుపుతారు.. h **వృశ్చికం** : రుణాలు తీరుస్తారు. మీ సంతానం వివాహం, విద్య విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కను పరుస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. పోస్టల్, ఎల్.ఐ.సి ఏజెంట్లకు ఆర్థికంగా బాగుంటుంది. i **ధనుస్సు** : ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. ఉద్యోగస్తులకు పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికంగా ఉంటాయి. దైవ, సేవా కార్యక్రమా లకు సహాయ సహకారాలు అందిస్తాయి. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. వస్త్ర, బంగారు, ఫ్యాన్సీ, పచారీ వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. j **మకరం** : గృహ మార్పులు, మరమ్మతులు అనుకూలిస్తాయి. స్త్రీల, ఆలోచనలు, అభిప్రాయాలకు మంచి స్పందన లభిస్తుంది. k **కుంభం** : వాహనం విలువైన వస్తువులు ఇతరులకిచ్చే విషయంలో లౌక్యంగా మెలగండి. విద్యార్థులు క్రీడలు, క్విజ్ పోటీల్లో రాణిస్తారు. గృహ నిర్మాణాలలో స్వల్ప అడ్డంకులు, చికాకులు ఎదుర్కొంటారు. L **మీనం** :సత్కాలం ఆసన్నమైంది, మీ ఆలోచనలు, పథకాలు అమలు చేయండి. అనుకున్న పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఉద్యో గస్తులు యూనియన్ కార్య కలాపాల్లో తలమునకలై ఉంటారు. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు మంచి స్పందన లభిస్తుంది.



# వేంకటేశ్వరుని సత్య లీలలు..

## సంకీర్తన

నిత్యకల్యాణం.. పచ్చతోరణం అనే మాట వేంకటేశ్వరస్వామికి సంబంధించినదే. అసలే వైభవంతో వెలుగొందే స్వామి .. అలాంటి ఆయ న కల్యాణోత్సవం చూడటానికి రెండుకళ్ళూ చాలవు. స్వామి కల్యాణోత్సవాన్ని తిలకించడమే ఈ జన్మకి దక్కిన మొదటి అదృష్టమైతే, ఇక ఆ స్వామికి కల్యాణోత్సవాన్ని జరిపించడం వలన ఎంతటి పుణ్యఫలితాలు కలుగుతాయో అర్థం చేసుకోవచ్చు.అందుకే తిరుమలలో స్వామికి కల్యాణం జరిపించడానికి భక్తులు పోటీలు పడుతుంటారు. ఇక అంతవరకూ వెళ్లే అవకాశం లేని వాళ్లు తమకి దగ్గరలో గల వేంకటేశ్వరస్వామికి కల్యాణం జరిపిస్తుంటారు. అవకాశాన్ని బట్టి కుటుంబసభ్యుల వరకూ .. బంధువులను పిలిచి ఈ వేడుకను జరుపుతుంటారు. మనసులోని కోరికలు ఫలించడం కోసం .. ఫలించడం వలన ఈ వేడుకను జరిపిస్తుంటారు.ఇక ప్రతి ఏడాది ఈ వేడుకను జరిపించే భక్తుల సంఖ్య కూడా అధికంగానే వుంటుంది. వేంకటేశ్వర స్వామికి .. అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో ఇలా కల్యాణాన్ని జరిపించడం వలన, సమస్త కష్టనష్టాలు తొలగిపోతాయి. దోషాలు .. పాపాలు .. నశించిపోతాయి. దారిద్ర్యము .. దుఃఖము దూరమై ఆయురారోగ్యాలు కలుగుతాయి. స్వామివారి కల్యాణాన్ని చేయించినవారికి ఎంతటి పుణ్యఫలం లభిస్తుందో, చూసినవారికి సైతం అంతటి పుణ్యఫలం లభిస్తుందని స్పష్టం చేయబడుతోంది.

లోకకళ్యాణం కొరకై యజ్ఞం తలపెట్టిన మహర్షులు త్రిమూర్తులలో గొప్పవారెవరో నిర్ణయించమని భృగుమహర్షిని పంపుతారు. అరికాలిలో నేత్రం కారణంగా తనకి గల శక్తిపట్ల గర్వితుడై ఉన్న భృగు మహర్షి, తొలుత సత్య లోకాన్ని చేరాడు. వేదగానం చేస్తూ బ్రహ్మ దేవుడు, ఆయన గాత్రానికి వీణానాదాన్ని అందిస్తూ సరస్వతీ దేవి సంగీతంలో సంలీనులై ఉన్నారు. ఆలుమగలిద్దరూ ఒకే అనుభూతిలో లయించి ఉండగా ఆ అనునాదం అనంతమై విస్తరించింది. భృఎగు రాక వారిని ఆటంక పరచ లేదు. దాంతో వారు ఆయన రాకకి స్పందించ లేదు. బ్రహ్మకు భూలోకంలో ఆలయాలుండవని శపించిన భృగవు, నేరుగా కైలాసానికి వెళ్ళాడు.

కైలాసంలో శివపార్వ తులు నాట్యంలో లీనమై ఉన్నారు. ఆది దంపతులతో బాటు గణపతి కుమారస్వామి సహితంగా నందీ భృంగీ, రుద గ్రణాలు ఆ పారవశ్యంలో ఉన్నారు. ఇక్కడా భృగు మహర్షికి స్వాగత సత్కారాలు లభించ లేదు. పార్వతీపరమేశ్వరులు తాళం తప్పకుండా చేస్తున్న నాట్యం సర్వసృష్టికీ శృతిలయలై ఉంది. అహంకార రహితుడై ఉండి ఉంటే భృగు మహర్షి, ఆది దేవుడు నాట్యమాపి తనని పలక రించే వరకూ సహజంగా, భక్తిగా, వేచి ఉండేవాడు. కానీ భృగువుకి అదనపు శక్తి ఉంది. దాని తాలూకూ అహంకారమూ ఉంది. కాబట్టి భక్తుడు భగవంతుడి కోసం వేచి ఉండటం కాదు, భగవంతుడే భక్తుడి రాక కోసం మెళకు వతో ఉండాలనుకున్నాడు. దాంతో ఆగ్రహాన్ని నిగ్రహించుకోలేక లింగాకృతికే తప్ప పరమే శ్వరుడి రూపానికి అర్చనలుండ రాదని శపించి వైకుంఠానికి వెళ్ళాడు. అక్కడ లక్ష్మీనారాయణు లు చదరంగ వినోదంలో ఉన్నారు. సత్యలోకంలో బ్రహ్మ సరస్వతుల



హృదయాలు సంగీత భరితమైతే, కైలాసంలో శివపార్వతుల తనువులు నాట్యగతిలోల యించి ఉన్నారు. వైకుంఠంలో లక్ష్మీ విష్ణువులు మేధస్సు పరంగా చదరంగ క్రీడలో మునిగి ఉన్నారు. సృష్టి స్థితి లయకారులం కదా అని త్రిమూర్తుల్లో ఎవరూ ఇల్లాలితో గడపటానికి టైం లేదు. బిజీగా ఉన్నాం అనలేదు, అను కోలేదు.

క్రీడా వినోదంలో మునిగి ఉన్న శ్రీహరి శ్రీదేవిలను చూశాడు భృగువు. అప్పటికే ఆగ్రహం హద్దులు దాటి ఉంది. కాలెత్తి మహా విష్ణువు వక్షస్థలంపై తన్నాడు. గుండెలపై తన్నిన బిడ్డణ్ణి చూసిన తండ్రిలా శాంతంగా చిరునవ్వు నవ్వాడు శ్రీహరి.

# రేషన్ లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందివ్వడమే లక్ష్యం

**-చల్లా రామకృష్ణారెడ్డి**



అరకులోయ : రాష్ట్రంలో రేషన్ లబ్ధిదారులకు అందించే దిశగా విశాఖ ఏజెన్సీ మన్యంలో పర్యటించానని రాష్ట్ర పౌరసరఫరాలు సంస్థ చైర్మన్ చల్లా రామకృష్ణా రెడ్డి అన్నారు. విశాఖ ఏజెన్సీలో పర్యటనలో భాగంగా గురువారం ఆరకులోయ ఎంఎల్ఎస్ గోడౌను సందర్శించి తనిఖీ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చైర్మన్ పదవి చేపట్టినప్పటి నుండి 11 జిల్లాలు విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొనే దిశగా విశాఖ ఏజెన్సీ మారుమూల గిరిజన ప్రాంతంలో అమాయక గిరిజనలు పడుతున్న కష్టాని పౌరసరఫరా సహకారం అందుతున్న తీరును తెలుసుకోవడం నిమిత్తం ఏజెన్సీ ప్రాంతమైన అరకు వచ్చానని అన్నారు. గిరిజన ప్రాంతంలో నిత్య అవసర వస్తువులు క్షేత్రస్థాయి నుండి క్రిందిస్థాయి నుండి పనిచేసే గిరిజనలకు చేరాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిసి పిఒ డి.కె. బాలజి. జిల్లా పౌరసరఫరా అధికార్లు, ఎఎస్.జెమగ్డు, జిసిడిఎం. పి. మోహన్, మేనేజర్ శ్రీను వాసురావు, గొడౌన్ ఇన్‌ఛార్జి ఒ గోపి, డీలర్లు పాల్గొన్నారు.

# బాలబాలికల కబడ్డీ టోర్నమెంటు పోటీలు



ఆలమూరు :- మండల కేంద్రం, ఆలమూరు శివారు కొత్తూరు ప్రభుత్వ హైస్కూల్‌లో గురువారం సి.ఎమ్.కప్ మండల స్థాయి హైస్కూల్స్ అండర్-14, అండర్-17 బాలబాలికల కబడ్డీ టోర్నమెంటును నిర్వహించారు. ఈ టోర్నమెంటులో బాలికల విభాగం అండర్ -14లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొత్తూరు ప్రథమ స్థానంలోను, డా॥ బొబ్బా జయశ్రీ జెడ్.పి. బాలికల హైస్కూల్ ద్వితీయస్థానంలోను నిలిచాయి. అలాగే అండర్-17లో మూలస్థానం జెడ్.పి. హైస్కూల్ ప్రథమస్థానంలోను, బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాల ద్వితీయ స్థానంలోను నిలిచాయి.

బాలుర విభాగం అండర్-14లో జెడ్.పి. హైస్కూల్ సంధిపూడి ప్రథమ స్థానంలోను, జెడ్.పి. హైస్కూల్, జొన్నాడ ద్వితీయస్థానంలోను నిలిచాయి. అలాగే అండర్- 17 విభాగంలో గవర్నమెంటు హైస్కూల్ ప్రథమ స్థానంలోను, జెడ్.పి. హైస్కూల్, సంధిపూడి ద్వితీయస్థానంలోను నిలిచాయి. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఆర్. గంగన్న, పి.టి. ఎ.సుధాకర్, పిఈటీలు శంకర్, ఎ.ఐశ్వర్య, నందమ్మ, అన్నపూర్ణ, సత్తిబాబులు పాల్గొన్నారు.

# ఉద్యోగావకాశాలకు కేరాఫ్ 'ఆర్‌కే స్టడీ సెంటర్'

అమలాపురం: కోనసీమలోని అమలాపురంలో ఎస్‌కెబిఆర్ కళాశాల దగ్గరలో రీజనింగ్ రమేష్ ఆధ్వర్యంలో రాజమండ్రి వారి ఆర్‌కే స్టడీ సెంటర్ నెలకొల్పబడింది. 2007లో ప్రారంభమైన ఈ స్టడీ సెంటర్ ఏపీలో వేలాది మంది నిరుద్యోగులను ఉద్యోగస్థులుగా తీర్చిదిద్దుతూ ఉద్యోగావకాశాలకు చిరునామాగా ఏపీలోనే నెంబర్ వన్ సంస్థగా పేరుగాంచింది. బడుగు బలహీన వర్గాల వారికి చెందిన విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో కోచింగ్ ఇవ్వడం ఈ సెంటర్ ప్రత్యేకత. రీజనింగ్ రమేష్ ఆధ్వర్యంలో విశాలమైన వాతావరణంలో అతిపెద్ద భవనంలో విశాలమైన తరగతి గదులతో పరిమిత సంఖ్యలో విద్యార్థులతో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. బట్టీపట్టే విధానం కాకుండా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు ద్వారా వారికి అర్థమయ్యే రీతిలో ప్రత్యేక బోధన ఇస్తున్నట్లు ఆయన తెలియజేసారు. ప్రతిరోజూ 10 గంటల నుండి 5 గంటల వరకు ఉదయం క్లాసులు, 5.30 గంటల నుండి 8.30 గంటల వరకు సాయంత్రం వేళలో బ్యాచ్‌లుగా ఎస్‌బిఐ క్లర్క్స్, సిఆర్‌టి, అర్థిమెటిక్స్, రీజనింగ్ క్లాసెస్, ఫ్రీ డెమో రైల్వే ఉద్యోగాల కొరకు ప్రత్యేక స్టడీ సెంటర్‌లో కోచింగ్ ఇస్తున్నారు. అదేవిధంగా ఈ నెల 6వ తేదీ నుండి మరొక బ్యాచ్‌ను ప్రారంభిస్తున్నట్లు, అడ్మిషన్లు కొరకు 94921 12456, 92937 79947 నెంబర్లలో సంప్రదించవచ్చని రీజనింగ్ రమేష్ తెలియజేసారు. అలాగే ఉన్నత చదువులు చదివి ఉద్యోగావకాశాల కోసం ఎదురు చూస్తున్న అనేక మంది విద్యార్థినీ విద్యార్థులు రీజనింగ్ రమేష్ ఆధ్వర్యంలో రాజమండ్రి వారి ఆర్‌కే స్టడీ సెంటర్‌లో ఉద్యోగాలు పొంది స్థిరపడ్డారని రీజనింగ్ రమేష్ తెలియజేసారు.

# హార్బర్ పనులు పరిశీలన

యానాం: సావిత్రినగర్‌లో రూ. 20 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రెండవ విడత హార్బర్ నిర్మాణ పనులను పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు పరిశీలించారు. పనులను నాణ్యతతో వేగంవంతగా పూర్తిచేయాలని హార్బర్‌ను త్వరలో ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని మిగిలిపోయిన నిర్మాణ పనులను సత్వరం పూర్తిచేసేలా ప్రజాపనుల శాఖ అధికారులు దగ్గరుండి చేయాలన్నారు. అనంతరం మత్స్య గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. పాఠశాలలోని విద్యార్థులతో ఆహార పదార్థాలను, విద్యాబోధనను అంశాలపైన అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న విద్యార్థులు ఫోన్ ద్వారా తెలియజేయాలన్నారు. ఈయన వెంట ప్రజాపనులశాఖ ఇఇ రాందాసు, విద్యాశాఖ అధికారి కాలేసాయినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలకు శ్రీకారం

తాళ్లరేవు: పరదేశమ్మ పేటలో వరసిద్ధి వినాయక ఆలయం ప్రాంగణం వద్ద వినాయక చవితి ఉత్సవాలకు ఆలయ కమిటీ సభ్యులు రాట మహూర్తం చేశారు. తొలత గణపతి పూజలు నిర్వహించారు. ఈ నెల 13న జరిగే వినాయకచవితి పందిళ్లు ఏర్పాట్లు చేశారు. వినాయక విగ్రహం ప్రతిష్ట కార్యక్రమం చేస్తున్నట్లు ఆలయకమిటి సభ్యులు అల్లూరి రామకృష్ణరాజు, ఎవివి సత్యనారాయణ, గోకవరపు అప్పారావు, నాయడుపెద్ద, గాదిరాజు సతీష్ తెలిపారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, సత్యనారాయణ, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపురంలో డెంగ్యూ జర్వాల జాడ

పెద్దాపురం: పెద్దాపురం పట్టణ ప్రాంతంలో డెంగ్యూ జ్వరాలు సోకినట్లు ఏడుగురిని గుర్తించడం జరిగినదని పెద్దాపురం ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్, ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ విజయమోహన్ తెలిపారు. సీజనల్ వ్యాధుల నేపధ్యంలో పెద్దాపురంలో 7, జి.రాగంపేటలో 3, పులిమేరులో 10 మంది డెంగ్యూ బారిన పడినట్లు గుర్తించామని, వారిని వెంటనే కాకినాడ జిజిహెచ్‌కి తరలించినట్లు తెలిపారు. డెంగ్యూ వ్యాధి నిర్ధారణకై ఆసుపత్రిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, రికార్డు చేసి తక్షణ చికిత్స ప్రారంభించామని తెలిపారు. దగ్గు, జ్వరం, తలనొప్పి వంటి ఇబ్బందికరమైన సమస్యలు వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. ఏరియా ఆసుపత్రి నిరంతరం వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని డాక్టర్ విజయమోహన్, డాక్టర్ రవికాంత్ తెలిపారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి

ఆలమూరు : గ్రామాలలో సమస్యల పరిష్కారానికి అధికారులు అందరూ కలసి కృషి చేయాలని మండల ప్రత్యేకాధికారి ఎమ్.నాగభూషణం అన్నారు. మండలంలో నవాబుపేటలలో ఎంపిడిఓ ఎమ్.వి.రమణారావు ఆధ్వర్యంలో గురువారం గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగభూషణం ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా గ్రామంలో జరిగిన అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. అనంతరం గ్రామంలో అధికారులతో పర్యటించి ఉన్న సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.పద్మావతి, ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు, హౌసింగ్, ఆర్.డబ్ల్యు.ఎస్. ఏఈలు ఎస్.జేజిబాబు, ఎమ్. పోశమ్మ, మండల ఇంజనీరింగ్ అధికారులు బి.రంగనాయకులు, ఏపిఓ ఎ.వి.రామారావు, వెలుగు ఏపిఎమ్ ఎమ్.సాంబశివరావు, మాజీ ఉపసర్పంచ్ నామాల వీరవెంకట సత్యనారాయణ, కార్యదర్శి ఎ. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మెక్కలతో పర్యావరణ పరిరక్షణ

**-రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్**



విశాఖపట్నం: మెక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్ అన్నారు. గురువారం సాయంత్రం ఆయన ఏయూ కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం వద్ద మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ వర్సిటీని హరితవనంగా తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. ప్రతీ విభాగంలో విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఆచార్య పి.వి.జి.డిప్రసాద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంపై విద్యార్థుల ర్యాలీ




యానాం: పౌష్టికాహారం వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గురువారం ఉదయం స్థానిక పరిపాలనాధి కార్యాలయం వద్ద సోషల్‌వెల్ఫేర్ శాఖ ఏర్పాటుచేసిన పౌష్టికాహారం ర్యాలీని పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. యానాం పురవీధులలో విద్యార్థులు ప్లకార్డులు చేతబూని భారీ ఎత్తున నినాదాలు చేస్తూ షాపులకు కరపత్రాలు పంపిణీచేస్తు పౌష్టికాహారం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు.

ఈ ర్యాలీలో సోషల్ వెల్ఫేర్ అధికారి చింతారామజోగి విద్యాశాఖాధికారి కాలే సాయినాద్, సోషల్‌వెల్ఫేర్ సిబ్బంది వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దాపురం ఎస్‌బిఐ బ్రాంచ్‌లో రూ. 23 లక్షలకు టోకరా

పెద్దాపురం: నకిలీ బంగారం పెట్టి పెద్దాపురం ఎస్.బి.ఐ. బ్రాంచిలో రూ. 23 లక్షలకు టోకరా ఇచ్చినట్లు వచ్చిన సమాచారంతో బ్యాంక్ మేనేజర్ సాగర్‌ని వివరణ కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని వస్తువులు బ్యాంకులో తనఖా పెట్టడంలో కొంత అనుమానం ఏర్పడినదని, దానికై బ్యాంకులో తనఖాలో ఉన్న గోల్డు మొత్తం విచారిస్తున్నామని పరిశీలన తరువాత నకిలీ బంగారం నిర్ధారించి , తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అయితే ఇటీవల కాలంలో బ్యాంకు లోన్లు ఎక్కువైన నేపద్యంలో తక్షణ అవసరాలకు బ్యాంకు ద్వారా రుణాలు పొందడానికి అధిక సంఖ్యలో ప్రజలు వస్తున్నారు. బ్యాంకు లావాదేవీలు తెలియక మద్య దళారీలను ఆశ్రయిస్తున్నారు. దళారీలు, బ్యాంకు ఉద్యోగులతో కుమ్మకై కమీషన్లు, తీసుకొని కార్యక్రమాలు పూర్తిచేస్తున్నారు. బంగారంపై రుణం పొందడానికి స్వచ్ఛమైన బంగారాన్ని నిర్ణయించే గోల్డు అప్రయిజర్ నిర్ణయిస్తాడు. అప్పుడు బ్యాంకు రుణం మంజూరుచేస్తుంది. ఇక్కడ దళారీ, అప్రయిజర్, బ్యాంకు ఉద్యోగి బాధ్యులౌతారు. అయితే పెద్దాపురం ఎస్‌బిఐ బ్యాంకులో జరిగిన రూ. 23 లక్షల టోకరాలో మేనేజర్ ఏ విషయం నిర్ధారించకుండ కేసుపెట్టకుండా సర్దిచెప్పున్నాడని ప్రజలు భావిస్తున్నారు.

## ఘనంగా పరవాడలో భూలోకమాంబ జాతర



పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో భూలోకమాంబ పండుగ గురువారము అంగరంగ వైభవంగా జరిగింది. వేకువ జామునుండే భక్తులుతో అలయం కిటకిటలాడింది. భక్తులుతో అలయ ప్రాంగణము అంతా కిక్కరిసిపోయింది. ముందుగా పరవాడ తాజా మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు, ఎంపిటిసి సభ్యులు పైల శ్రీనువాసురావు, సిరపురపు అప్పలనాయుడు, పైల సన్యాశిరావు మాష్టర్ , పైల పోతినాయుడు (పెద్దింటి), రెడ్డిశ్రీనువాసురావు, పైలహరేష్, అమ్మవారిని దర్శించికొని ప్రత్యేక పూజలు చేసారు.

అనంతరము సాయంత్రము ఏర్పాటు చేసిన సంస్కృతి కార్యక్రమాలు ప్రజలును ఎంతగానో అకట్టుకున్నాయి.

పరవాడ మండలము బొట్టవానిపాలెం గ్రామంలో గురువారము శ్రీకృష్ణుని పెందుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు అప్పలనాయుడు, జడ్పిటీసి పైల జగన్నాదరావు, ఎంపిపి మాస వరపు అప్పలనాయుడు, వియ్యపుచిన్నా, జోగినాయుడు, బొండా సన్నిదేముడు తదితర్లు దర్శించుకున్నారు.

## ఆకట్టుకుంటున్న వినాయక మట్టి విగ్రహం....

కాకినాడ : తూర్పుగోదావరిజిల్లా రంగంపేటకు చెందిన సైకతశిల్పి దేవిని శ్రీనివాస్ రంగంపేటలో నిర్మించిన మట్టి విగ్రహం చూపరులను ఆకట్టుకుంటుంది. నాకోసం కాలుష్యం చేయవద్దు అంటూ మట్టితో నిర్మించిన వినాయక విగ్రహానికి విశేష స్పందన లభిస్తుందని పేర్కొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలంటూ అందరూ మట్టి విగ్రహాలను పూజించలంటు సందేశం ఇస్తున్నామన్నారు. రసాయనాలతో కూడిన విగ్రహాలను పూజించడం వలన పర్యావరణ పరిరక్షణ కోల్పోవడంతో పాటు నీటి కాలుష్యం కూడా ఏర్పడుతుందని కావున అందరూ మట్టి విగ్రహాలనే పోషించాలంటే తెలిపారు.

# అర్ధరాత్రి 12 గంటల వరకు హోటల్స్ నిర్వహణకు అనుమతులు

**- మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు వర్తింపు**

**- వారంలోగా జీవో విడుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి పితాని ఆదేశం**

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ప్రభుత్వం నుండి అధికారికంగా నమోదు చేయించుకుని అనుమతులు పొందిన హోటల్స్‌ను అర్ధాత్రి 12 గంటల వరకు నిర్వహించుకునేలా రాష్ట్ర కార్మిక, ఉపాధి కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ ఆమోదం తెలిపారు. గురువారం వెలగపూడి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ సభ్యులతో మంత్రి పితాని సత్యనారాయణ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో హోటల్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్టంలో హోటల్స్ నిర్వహణకు సంబంధించి రాత్రి సమయంలో 10:30 గంటల వరకు మాత్రమే ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం జరిగిందని ఆ సమయాన్ని అర్ధరాత్రి 12 గంటల వరకు పొడిగించేలా చూడాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా పోలీస్, కార్మిక శాఖా అధికారులతో మంత్రి సమావేశమై చర్చించారు. అనంతరం మంత్రి పితాని మాట్లాడుతూ ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్స్ మరియు మున్సిపాలిటిలలో ప్రభుత్వం నుండి అధికారికంగా నమోదు చేయించుకుని ప్రభుత్వ అనుమతులు ఉన్న హోటల్స్‌లో రాత్రి 12 గంటల వరకు నిర్వహించుకునేలా మంత్రి ఆమోదం తెలిపారు. కార్మిక చట్టాల ప్రకారం ప్రతి కార్మికుడి పనివేళలు 8 గంటలకు మించి ఉండకూడదని, వారంలో ఒకరోజు సెలవు రోజుగా ప్రకటించాలనీ, పనివేళలకు మించి పనిచేస్తే ఓటీ కల్పించాలని, రాత్రివేళలో పనిచేసే కార్మికులకు వారికి అనుగుణంగా విశ్రాంతి గదులు కల్పించాలని, మహిళా కార్మికులెవరైన ఉంటే వాళ్ళకు సెక్యూరిటి కల్పించే బాధ్యత హోటల్ యాజమాన్యానిదేన్ని హోటల్ అసోసియేషన్ సభ్యులకు మంత్రి సూచించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్టం నూతన రాజధానిగా అభివృద్ధి చెందుతున్న సందర్భంలో రాత్రి వేళల్లో ఫుడ్ కోర్టు నిర్వాహణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో అనుమతులు కల్పించటం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. దీనికి సంబంధించిన జీవోను అధికారికంగా వారం లోపు ఇచ్చేలా చర్యలు తిసుకోవాలని అధికారులను అదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించటంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో కార్మికశాఖ కమిషనర్ వర్రప్రసాద్, డిసీపీ గజరావ్ భూపాల్, ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.శ్రీనుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ ఎమర్జన్సీ ప్రకటించడండి

**జిల్లా కాంగ్రెస్ పార్టీ డిమాండ్**

విజయనగరం: జిల్లాలో విష జ్వరాలు, డెంగ్యూ వ్యాధులు, అంటువ్యాధులు పెరుగుతున్న , వాటి బారిన పడి రోజు రోజుకూ మృతుల సంక్య పెరుగుతున్న సరిపడినంతగా వైద్య సేవలు అందుబాటులో లేవని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యడ్ల ఆదిరాసు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాను వణికిస్తున్న విషజ్వరాల నుంచి ప్రజలను రక్షించాల్సి బాధ్యత పూర్తి స్థాయిలో ప్రభుత్వం తీసుకోవడం లేదని విచారం వ్యక్తం చేశారు. ఏజన్సీ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు లేవని ఇంత సాంకేతికత అందుబాటులోకి తేలేకపోవడం దారుణమన్నారు. జిల్లాలో హెల్త్ ఎమర్జన్సీ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

# గాంధీజీ భావాలను అలవరుకోవాలి

**జెఎన్‌టియుకె ప్రిన్సిపాల్ ప్రసాదరాజు**




కాకినాడ: జాతిపిత మహాత్మా గాంధీజీ భావాలను నేటియువత అలవర్చు కోవాలని జెఎన్‌టియుకె ప్రిన్సిపాల్ డాక్టర్. జివిఆర్. ప్రసాదరాజు సూచించారు. గురువారం స్థానిక గాంధీభవన్ వ్యవస్థాపకుడు డా. తనికెళ్ళ సత్య నారాయణ మూర్తి సవస్మరణార్ధం భవనంలో సాంబమూర్తి వికలాంగ పాఠశాల విదార్థినాలకు అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తనికెళ్ళ చిత్ర పటానికినికి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ గాంధీ సిద్ధాంతమే నేడు ప్రపంచవ్యాప్తంగా ఆచరిస్తున్నారన్నారు. శరీర అవయవ్లో లోపాలున్నా దాన్ని అధిగమించి అనుకున్న ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని ప్రసాదరాజు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాంధీ భవన్ అధ్యక్షుడు సబ్బెళ్ళ గంగిరెడ్డి, డివిఎన్. శర్మ,వాసా సత్యనారాయణ, చంద్రశేఖర్, ఆలపాటి శ్రీను, మూర్తి,కలికేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 256వ రోజు ప్రజాసంకల్పయాత్ర పెందుర్తి నియోజకవర్గ దృశ్యాలు



పెందుర్తి: ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని.. వారిలో భరోసా నింపేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర విశాఖపట్నం జిల్లాలో దిగ్విజయంగా కొనసాగుతోంది. జననేత 256వ రోజు పాదయాత్రను గురువారం ఉదయం పెందుర్తి నియోజకవర్గం చిన్నగొల్లలపాలెం క్రాస్ నుంచి ప్రారంభించారు. అక్కడి నుంచి అమృతాపురం, ఇప్పవానిపాలెం మీదుగా జెర్రిపోతుల పాలెం వరకు నేటి పాదయాత్ర కొనసాగనుంది.

తమ బతుకుల్లో నవ్వుల పువ్వులు విరిసేలా చేయాలన్న సంకల్పంతో సుదీర్ఘ పాదయాత్ర సాగిస్తున్న జనపథికుడిను కలిసేందుకు ఉదయం నుంచే పెద్ద ఎత్తున అభిమానులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు నైట్ క్యాంప్‌కు తరలివచ్చారు. జననేత సంకల్ప సిద్ధి విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ స్థానిక ప్రజలు సర్వమత ప్రార్థనలు జరిపించారు. ప్రజాసమస్యలు తెలుసుకుంటూ.. వారికి నేనున్నా అని భరోసానిస్తూ వైఎస్ జగన్ పాదయాత్రలో అడుగులు ముందుకు వేస్తున్నారు. ఇప్పటివరకు జననేత





ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా జగనన్న అడుగులో అడుగు వేస్తున్న ఉత్తర నియోజకవర్గం 39వ వార్డు వైకాపా సీనియర్ నాయకుడు బగాది విజయ్ కుమార్



ప్రజాసంకల్పయాత్రలో భాగంగా 2,904.3 కిలోమీటర్లు నడిచారు.











వైకాపా అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన 'నవరత్నాలు' పథకాలు ప్రచారంలో భాగంగా గ్రేటర్ విశాఖ 46, 48వ వార్డుల్లో వైకాపా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మళ్లా ధనలత ఆధ్వర్యంలో గడపగడపకూ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఇంటింటికీ వెళ్లి రానున్న రోజుల్లో రాజన్న రాజ్యం రావాలని, అందుకు ప్రతీ మహిళా జగనన్నకు తోడుగా ఉండాలని వీరు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 46వ వార్డు మహిళా అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి, రత్నాభాయి, సిహెచ్. కృప, కృష్ణవేణి, అప్పలనరసమ్మ, రమణమ్మ, వరలక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## 'పండుగ పూట పాపం చేయడం' పోస్టర్ ఆవిష్కరణ

నర్సీపట్నం: పండుగ పూట పాపం చేయడం ఎందుకు అనే గోడ పత్రికను మంత్రి అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందరు కూడా మట్టి విగ్రహాలు వాడాలని, రసాయన రంగులు, విగ్రహాలు వాడరాదన్నారు. ఈ కార్యక్రమంలో జయభారత్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడాల వెంకటరమణ, బిఎస్పి నాయకులు నేతల నాగేశ్వరరావు, జయభారత్ నాయకులు జి.కృపాకరరావు, లోవరాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## మలేరియా డెంగ్యూ జ్వరం రాకుండా అవగాహనా కార్యక్రమం

భీమునిపట్నం: భీమిలి , తగరపువలస డివిజన్ ల లో మూడు రోజులు పాటు మలేరియా డెంగ్యూ జ్వరం చికిన్ గున్యా వంటి వ్యాధులు రాకుండా వుండడానికి తీసుకోవలిసిన జాగ్రత్తలు పై అవగహన కార్యక్రమం నిర్వ హిస్తున్నామని, పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవల్ససిన బాధ్యత ప్రతీ పౌరుడికి ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు భీమిలి తగరపువలస జోన్ పరిధిలో వున్న అన్ని వార్డుల్లో పారిశుద్యం మెరుగు పరచడం పై దృష్టి పెట్టామని జోనల్ కమిషనర్ పి.దుర్గాప్రసాద్ అన్నారు.డెంగ్యూ జ్వరాలు వ్యాప్తిని నిరోధించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.ప్రజలకు అవగాహనా కలిపించడానికి గురువారం ఎస్.ఎల్.ఎఫ్ సిబ్బంది ,సాదకారికమిత్ర. సిబ్బంది ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రజలకు దోమల రాకుండా పరిసర రాలు పరిశుభ్రత వుంచుకోవాలని వారు అవగాహన కలిపిస్తారని చెప్పారు . ఈ కార్యక్రమం సానిటేషన్ ప్రత్యేక అధికారి వు.వి.సూర్యనారాయణ పర్యవేక్షణ లో జరుగుతుందని. జోనల్ కమిషనర్ పి.దుర్గాప్రసాద్ తెలిపారు

## విజ్ఞాన ఉపగ్రహ నమూనాల ప్రదర్శన

బెంగళూరు : విజ్ఞానశాస్త్రంపై ఇంజినీరింగ్ విద్యార్థులకు ఆసక్తి కలిగించేందుకు ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్ నిమ్హాన్స్ ప్రాంగణంలో ప్రద ర్శన ఏర్పాటు చేసింది. ముఖ్య మంత్రి కుమారస్వామి దీన్ని ప్రారంభించారు.

దేశ రక్షణకు సంబంధించిన పరికరాలు ప్రధానంగా ఉపగ్రహాలు, రాకెట్ లాంఛర్లు, సబ్ మేరియన్లు, ఇతర నమూనాలను ప్రదర్శనలో ఉంచినట్లు రక్షణ పరిశోధన రంగం (డీఆర్‌డీఓ) అధికారులు తెలిపారు. వీటి ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు.

## వై.సి.పి.పార్టీ పట్టణ కమిటీ సమావేశం

భీమునిపట్నం :తగరపువలస వై.సి.పి.పార్టీ కార్యాలయం లో అక్రర మాని వెంకటరావు ఆధ్వర్యంలో పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. వెంకటరావు మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్ర గా జగన్ మోహనరెడ్డి పాదయాత్ర తో వస్తున్నారని. అలాగే 9 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3.గంటలకు కంచరపాలెం లో బహిరంగ సభలో జగన్ మాట్లాడతారని ఆ సమావేశానికి భీమిలి నియోజకవర్గం లో ప్రతీ గ్రామం నుండి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు. అదిక సంఖ్య లో వెళ్లి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు జీరు.వెంకటరెడ్డి,ఎస్ కరుణాకర రెడ్డి, అల్లిపిల్లి.నర్సింగరావు,కదిరి ఎల్లాజీ, చెల్లూరి.గౌరినాయుడు, కదిరి.చిన్నఎల్లాజీ, ప్రకాష్,సంజీవరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిట్టివలస చేరుకున్న ఎ.ఐ.టి.యు.సి ప్రచార బస్సు యాత్ర

### పెట్టుబడిదారులకే మొగ్గు చూపుతున్నారు

భీమునిపట్నం: తగరపువలస రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతున్న ఎఐటియుసి బస్సు యాత్ర తగరపువలస బ్రిడ్జి వద్దకు చేరుకుంది. దాంతో నాయకులు, కార్యకర్తలు వెళ్ళి స్వాగతం పలికి చిట్టివలస, గొల్లవీధి మీదుగా తగరపువలస జంక్షన్ కు చేరుకున్నారు. అనంతరం స్థానిక జంక్షన్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అనంతరం ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు అల్లు బాబూరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎఐటియుసి ఉప కార్యదర్శి రావులపల్లి రవీంద్రనాధ్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ, రాష్టంలో చంద్రబాబు కార్మికులకు ఎలాంటి ప్రయోజనాలు చేయకుండా, పెట్టుబడిదారులకే మొగ్గు చూపు తున్నట్లు తెలిపారు. చిట్టివలస జ్యూట్ మిల్ మూతబడి ఏళ్ళు గడుస్తున్నా పట్టించుకోకుండా సి.ఎం కాలవ్యవధి చేస్తున్నారని చెప్పారు.

ఇంక ఈ కార్యక్రమంలో అల్లు బాబూరావు, పీతల సూరిబాబు,కొండపు ఈశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలో ఉన్న వారికి సహనం అవసరం : నారాయణస్వామి

సైదాపేట : అధికారంలో ఉన్న వారికి విమర్శలు ఎదుర్కొనే సహనం ఉండాలని పుదు చ్చేరి ముఖ్యమంత్రి నారాయణస్వామి తెలిపారు. రాష్ట్ర భాజపా అధ్యక్షురాలు తమిళిసై తూత్తు కుడికి విమానంలో ప్రయాణించేటప్పుడు అదే విమానంలో కెనడాలో చదివే విద్యార్థిని సోఫియా కూడా ఉన్నారు.

అప్పుడు సోఫియా భాజపాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీని గురించి విమానం దిగిన తర్వాత తమిళిసై, విద్యార్థిని మధ్య వాగ్వాదం జరిగింది. తమిళిసై ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోఫియాను పోలీసులు అరెస్టు చేశారు. సోఫియాకు మద్దతుగా డీఎంకే అధ్య క్షుడు స్టాలిన్, వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్ తదితరులు ప్రకటనలు చేశారు. ఈ నేపథ్యంలో పుదుచ్చేరి ముఖ్యమంత్రి నారాయణస్వామి ట్విట్టర్‌లో స్పందించారు. అధికారంలో ఉండే వారికి విమర్శలను ఎదుర్కొనే సహనం ఉండా లని అందులో వ్యాఖ్యా నించారు. ప్రజల గళాన్ని అణచివేయ కూడదని సూచించారు. అలా చేస్తే ప్రజాస్వామ్యం కాదని, సర్వాధికారం అవు తుందని తెలిపారు.

# మట్టి వినాయకుని పూజిద్దాం

- పర్యావరణాన్ని కాపాడుకుందాం
- స్వాతి ప్రమోటర్స్ యండీ రమేష్ రెడ్డి



విశాఖపట్నం: పర్యావరణాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత అందరిపైనా ఉందని స్వాతి ప్రమోటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ రెడ్డి పేర్కొన్నారు.

గురువారం నగరంలో అక్కయ్యపాలెం రామచంద్రనగర్ షిరిడిబాబా దేవాలయం వద్ద, మరియు సీతమ్మధార బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లో అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద 50 వేల మట్టి వినాయక ప్రతిమలను ఉచిత పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనాలతో కూడిన వినాయక ప్రతిమలను పూజించడం, నిమజ్జనం చేయడం సమస్త జీవరాశికి హానికరం అని అన్నారు. అందుకే గత కొన్నేళ్లుగా మట్టి వినాయక ప్రతిమలను స్వయంగా తయారు చేయించి ఉచిత పంపిణీ చేస్తూ నగరంలో పర్యావరణ వినాయక చవితి జరుపుకునేలా ప్రజల్లో చైతన్యం తెస్తున్నామన్నారు. ఈ ఏడాది 50 వేల మట్టి ప్రతిమల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా ప్రారంభించిన విషయాన్ని రమేష్ రెడ్డి గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు అన్నంరెడ్డి వాణి, అక్కయ్యపాలెం బాబా టెంపుల్ అధ్యక్షుడు ఆర్. మహాలక్ష్మీనాయుడు, ఎ. అప్పారావు, లక్ష్మణరావు, వెంకట రమణ, అభయ ఆంజనేయ స్వామి దేవాలయం అధ్యక్షుడు ఎ.ఎస్.ఎన్. రాజు మరియు స్వాతి సంస్థ డిజిఎంఎస్, కె.బి.ఎస్. శేఖర్, ఐఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కచ్చితమైన ఓటరు జాబితాను సిద్ధం చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆర్.పి. సిసోడియా



విశాఖపట్నం: కచ్చితమైన ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆర్.పి. సిసోడియా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా తప్పిదాలు లేకుండా సక్రమంగా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన గ్రామీణ ప్రాంతాల్లో 1100లు, పట్టణ ప్రాంతాల్లో 1300 ఓటర్లు ఉంటే అదనపు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వసతులను మెరుగుపరచాలని చెప్పారు. కొన్ని పాఠశాలలలో ర్యాంపులు లేవని ర్యాంపులు నిర్మించాలని సూచించారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఓటు నమోదుపై అవగాహన కల్పించాలని అన్నారు. ఫారం 6, 7, 8లను అందరికి అందుబాటులో ఉంటచాలన్నారు. షెడ్యూల్ ప్రకారం పేపర్ పబ్లిషింగ్, డ్రాఫ్ట్ నోటిఫికేషన్ చేయాలన్నారు. ప్రతీ జిల్లాకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించాలన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో భాగంగా క్లైమ్స్ మరియు అబ్జక్షన్లకు సంబంధించి బిఎల్ఓలు ఇంటింటికీ తిరిగి పరిశీలించాలన్నారు. మండల, డివిజన్, జిల్లాలలో అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులతో సమావేశాలను నిర్వహి ంచడం, పాత్రికేయుల సమా వేశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్ల జాబితాలో తప్పులను సరిదిద్దాలన్నారు. ప్రజలందరికీ ఓటు హక్కు విని యోగంపై స్వచ్ఛంద సేవా సంస్థలు, మండల సమాఖ్యలు, డ్వాక్రా గ్రూపుల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సమ్మరీ రివిజన్‌లో భాగంగా డ్రాఫ్ట్ రోల్స్‌ను పబ్లిష్ చేయడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతోను, పాత్రికేయులతోను సమావేశాలను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో నేడల్ అధికారిగా జాయింట్ కలక్టర్‌ను నియమించామన్నారు. ఎలక్టోరల్ రోల్స్‌కు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను తయారు చేసుకుని జిల్లా స్థాయి బోర్డు కమిటీ మీటింగ్‌ను పెట్టడం జరిగిందన్నారు. అన్ని గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్ల అవగాహన కార్యక్రమాలతో పాటు 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతున్నదన్నారు. జిల్లా వ్యాప్తంగా 4052 పోలింగ్ కేంద్రాలు వున్నాయని, వాటిలో 62 పోలింగ్ స్టేషన్లు పై అంతస్తులలో ఉన్నాయని వాటిని ర్యాంపు సౌకర్యం చేయనున్నామన్నారు. 2 కిలో మీటర్లు పైబడి దూరం ఉన్న ప్రాంతాలలో అదనంగా 150 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్-2 డా. ఎ. సిరి, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, కలక్టర్ కార్యాలయ ఎన్నికల సూపరింటెండెంట్ మూర్తి తదితలు పాల్గొన్నారు.

# చివరి టెస్టులో కీలక మార్పులు!

లండన్: చివరి టెస్టులోనైనా గెలిచి పరువు దక్కించుకోవాలని చూస్తోన్న కోహ్లీసేన జట్టులో పలు మార్పులు చేయాలని వ్యూహాలు రచిస్తోంది. యువ ఆటగాడు హనుమ విహారికి తుది జట్టులో స్థానం ఇవ్వాలని అనుకుంటుండగా... మరోపక్క అశ్విన్‌ను తప్పించి జడేజాను తీసుకోవాలని యోచిస్తోందట. ఆతిథ్య ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా శుక్రవారం ఇరు జట్ల మధ్య చివరి టెస్టు ప్రారంభంకానుంది. ఇప్పటికే ఇంగ్లాండ్ 3-1తో సిరీస్‌ను చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే.

ఇంగ్లాండ్ గడ్డపై భారత ఆటగాళ్ల ప్రదర్శనపై ఇప్పటికే పలువురు మాజీ క్రికెటర్లు విమర్శల వర్షం కురిపిస్తున్నారు. ఓటమికి కోచ్ రవిశాస్త్రి బాధ్యత వహించాలని అన్నారు. దీంతో కోహ్లీ సేన ఎలాగైన చివరి టెస్టులో విజయం సాధించాలని కసిగా ఉంది. తుది జట్టులో పలు మార్పులు చేసి బరిలోకి దిగాలని జట్టు మేనేజ్‌మెంట్ తీవ్రంగా కసరత్తులు చేసింది. ఈ నేపథ్యంలో ఎవరి స్థానంలో ఎవరు ఆడతారన్న దానిపై పలు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

**రవిచంద్రన్ అశ్విన్ స్థానంలో రవీంద్ర జడేజా**

ఆతిథ్య ఇంగ్లాండ్‌తో మూడో టెస్టు అనంతరం అశ్విన్ నాలుగో టెస్టులో ఆడతాడా? లేదా? అన్న దానిపై చర్చ జరిగింది. మరో పక్క రవీంద్ర జడేజాకు ఎందుకు ఒక్క అవకాశం కూడా ఇవ్వలేదని పలువురు ప్రశ్నించారు. మూడో టెస్టులో గాయపడిన అశ్విన్ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ నాలుగో టెస్టులో ఆడాడు. కానీ, ఈ టెస్టులో అశ్విన్ బౌలింగ్ తీరుపై సర్వత్ర అనుమానాలు నెలకొన్నాయి. అశ్విన్ ఏదో అసంతృప్తితో ఉన్నాడని, అందుకే అతడు సరిగా బౌలింగ్ చేయలేదని పలువురు మాజీలు విమర్శలు గుప్పించారు. ఇవన్నీ పరిగణనలోకి తీసుకున్న మేనేజ్‌మెంట్ చివరి టెస్టులో అశ్విన్‌ను తప్పించి జడేజాకు స్థానం దక్కనున్నట్లు తెలుస్తోంది.

**తిరిగి జట్టులోకి దినేశ్ కార్తీక్**

మొదటి రెండు టెస్టుల్లో ఆశించిన స్థాయిలో రాణించని దినేశ్ కార్తీక్‌ను పక్కన పెట్టిన కోహ్లీ యువ ఆటగాడు రిషబ్ పంత్‌కు అవకాశం ఇచ్చాడు. కానీ, అరంగేట్ర ఆటగాడు పంత్ కూడా విఫలమయ్యాడు. అనుభవం ఉన్న ఆటగాడు దినేశ్ కార్తీక్ జట్టులో ఉండటం మేలని భావించి ఇంగ్లాండ్‌తో చివరి టెస్టుకు అతన్ని తిరిగి జట్టులోకి తీసుకోవాలని అనుకుంటోందట.

# సెక్షన్ 377పై సుప్రీం కోర్టు తీర్పు

## దేశానికిది మరింత చేటు కలిగిస్తుంది బీజేపీ ఎంపీ సుబ్రమణియన్ స్వామి

న్యూఢిల్లీ: స్వలింగ సంపర్కం నేరం కాదంటూ సెక్షన్ 377పై సుప్రీం కోర్టు వెల్లడించిన తీర్పును వివాదాస్పద బీజేపీ ఎంపీ సుబ్రమణియన్ స్వామి తప్పు పట్టారు. స్వలింగ సంపర్కం వలన హెచ్ఐవీ కేసులు ఎక్కువ అవుతాయని, దేశానికి చేటు తగిలి తీరని నష్టం జరుగుతుందని బీజేపీ ఎంపీ సుబ్రమణియన్ స్వామి ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం సెక్షన్ 377పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై సుబ్రమణియన్ స్వామి మీడియాతో మాట్లాడారు. సుప్రీం కోర్టు నేడు ఇచ్చిన తీర్పు అంతిమ తీర్పుకాదని, సుప్రీం కోర్టులోని ఏడుగురు సభ్యుల బెంచ్ ముందు మళ్లీ విచారణ చెయ్యడానికి అవకాశం ఉందని బీజేపీ ఎంపీ సుబ్రమణియన్ స్వామి గుర్తు చేశారు.

## అసెంబ్లీలో నవ్వుల వర్షం

అమరావతి: అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రస్తావించిన ఒక సెంటిమెంట్ సభలో నవ్వుల వర్షం కురిపించింది. ఈ సెంటిమెంట్ విషయమై బిజెపి ఎల్పీ విష్ణుకుమార్ రాజు, టిడిపి మంత్రి యనమల రామకృష్ణుడు పరస్పరం 'పంచ్' లు వేసుకున్నారు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కాగా ఉదయం ప్రశ్నోత్తరాలతో శాసన సభ ప్రారంభమైంది.


**LOANS / లోన్స్**
**HAPPY HOMES**
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
**94902 33750**


# కోడెల ఓ ఫ్యాక్షనిస్టు...

- చంద్రబాబుకు 3 లక్షల కోట్ల అక్రమాస్తులు
- వైకాపా ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్టణం: ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాద్‌పై వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కోడెల ఓ ఫ్యాక్షనిస్టు అని... కేసు నుంచి బయటపడి స్పీకర్ అయ్యారని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వాన్ని విజయసాయి దుయ్యబట్టారు... టీడీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. చంద్రబాబు 3 లక్షల కోట్ల అక్రమాస్తులు కూడబెట్టారని ఆరోపించిన విజయసాయి... బీజేపీని అంటరాని పార్టీగా చేసేసి అవినీతి మరకను తుడుచుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీతో జతకట్టేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విజయసాయి ఆరోపించారు. వైసిపి ఎంపి విజయసాయి రెడ్డి విశాఖపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ స్పీకర్ కోడెల ఒక ఫ్యాక్షనిస్ట్ అని...ఆయనపై హత్యా కేసులున్నాయని చెప్పారు. కేసుల నుంచి ఆయన ఎవరి సాయంతో బయటకు వచ్చారో అందరికి తెలుసు. కేసులు మాఫీ చేయించుకుని స్పీకర్ అయ్యారు. అధికార పార్టీకి స్పీకర్ అడుగులకు మడుగులొత్తుతున్నారు... అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీడీపీకి రోజులు దగ్గర పడ్డాయని... త్వరలోనే వారికి ప్రజలు బుద్ధిచెబుతారని విజయసాయి వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాను ప్రభుత్వం అణచివేయాలని చూస్తోందని ఆరోపించారు. సోషల్ మీడియాలో వైఎస్సార్‌సీపీ ఆధిపత్యం సాధించిందని, చంద్రబాబు ప్రజా వ్యతిరేక పాలనను ఎండగడుతూ విమర్శించడంలో విజయవంతం అయ్యామని ఆయన పేర్కొన్నారు. సోషల్ మీడియాను టార్గెట్ చేస్తూ జరుగుతున్న అరెస్టులని తిప్పికొడుతున్నామని చెప్పారు. ప్రతిపక్షాన్ని అంతుచూస్తామని సీఎం చేసిన వ్యాఖ్యలను విజయసాయి రెడ్డి ఖండించారు. సోషల్ మీడియాలో కార్యకర్తలపై పెట్టిన కేసులు అక్రమ కేసులు అని, ఈ విషయాన్ని సుప్రీం కోర్టు కూడా పేర్కొందని చెప్పారు. ఏపీ శాసనసభ రాజ్యాంగ విరుద్ధమైన సభ అని సాక్షాత్తూ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్న విషయాన్ని విజయసాయి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు తాము ఎందుకు హాజరు కావడం లేదో బహిరంగ లేఖ రాశామని తెలిపారు. 23 మంది పార్టీ ఫిరాయింపులకు పాల్పడి, వారిలో ముగ్గురిని మంత్రులుగా చేసిన ఎమ్మెల్యేలను డిస్‌క్వాలిఫై చేయండి...మరునాడే మా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరవుతారని విజయ సాయి చెప్పారు. శాసనసభ సభ్యులు సభకు వెళ్లకుండా జీతాలు తీసుకోవడంపై విజయసాయి రెడ్డి స్పందించారు. శాసనసభకు వెళితేనే అలవెన్స్‌లు వస్తాయని గుర్తుచేశారు. వైఎస్సార్‌సీపీ చేసే విమర్శలు సహేతుకంగా ఉంటాయని... కానీ టిడిపి ప్రభుత్వం వ్యక్తిగత విమర్శలకి దిగుతోందన్నారు. హైకోర్టు చంద్రబాబుపై సీబీఐ విచారణకు అదేశించినప్పుడు ఆయన భయపడి స్టే తెచుకున్నారు.









● VIJAYABHANU - Visakhapatnam ●
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com